RNI APTEL / 2006 / 17980
POSTAL REGD.NO. VSP - 142 / 2015-2017

# క్రైస్తవనాడు

₹ : 5

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

www.facebook.com / christavanaadu
www.christavanaadu.weebly.com

CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY
REGD. NEWS PAPER

POST BOX NO. : 2, OLD DAIRY FARM POST,
ADARSHNAGAR, VISAKHAPATNAM - 530 040.
A .P., INDIA. Call : 9346960601, 9490266640.
christavanaadu@gmail.com & christavanaadu1@yahoo.co.in


సంపుటి : 10 సంచిక : 15
ఎడిటర్ : వై.కనకరాజు
2016 మార్చి 16-31
పేజీలు : 8

PUBLISHED FROM VISAKHAPATNAM
CHRISTAVANAADU WhatsApp : 8333012184

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు! 'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★


ప్రార్థించండి! పాల్గొనండి!! దైవ దీవెనలు పొందండి!!!
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)
1-9-52/ఇ/3, రాంనగర్, హైదరాబాద్ - 500 020.
యు.పి.ఎఫ్.
ఆదివారపు సాయంకాల ఆరాధన
ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్
జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా, అడిక్‌మెట్, హైదరాబాద్‌లో జరుగును.
సమయము :
సా॥ 5గం॥ల నుండి
8.30 ని॥ల వరకు
అందరికి ఆహ్వానము
జాయ్ చెరియన్
యు.పి.ఎఫ్.ఫౌండర్ & ప్రెసిడెంట్
వివరములకు :
040-27624030
అన్ని వాహనములకు పార్కింగ్ సౌకర్యము కలదు. బస్ & రైలు (ఎమ్.ఎమ్.టి.ఎస్) సౌకర్యము కలదు.
బస్ నెం. 86,86కె, 86జె కోఠి మరియు సికింద్రాబాద్ నుండి కలవు.




**ఈ ప్రజలు పెదవులతో నన్ను ఘనపరచుదురు గాని వారి హృదయము నాకు దూరముగా ఉన్నది. వారు మానవులు 'కల్పించిన పద్ధతులు' దైవోపదేశములని 'బోధించుచు' నన్ను 'వ్యర్థముగా' ఆరాధించుదురు. ★**

(భవిష్యత్ ఎరిగిన దేవుని మాట ఇప్పుడు అనేకులు నెరవేరుస్తున్నారు. మీరట్టి కోవకు చెందకూడదు).

దేవుడు 'నిత్యారాధకుడు'. ఇది గమనించకే అనేకులు తమకిష్టమైన రోజు ఆరాధిస్తున్నారు. అలానే ఆరాధించుటకు పురిగొల్పుతున్నారు. మరికొందరు 40 దినాలు, రకరకాల దుస్తులు ధరిస్తూ ఆరాధిస్తుండుటా చూస్తున్నాం. అందును బట్టి నూతనంగా దేవుని యొద్దకు వచ్చే 'విశ్వాసులు' గలిబిలికి లోనౌతున్నారు. దేవుని ఇలానే ఆరాధించాలంటూ ఎవరికి తోచినట్లు వారు ప్రకటిస్తున్నారు. తమ తమ ఆధిక్యతలను నిలబెట్టుకొనేందుకు తెగ తాపత్రయ పడుటా చూస్తుంటాం. సత్యమని బైబిలు బయల్పరచిన 'వాక్యము' ఏం చెబుతుందో గమనించి ఆచరించు వారే కొదువగానున్నారు. అందెట్టి సందేహము లేదు.

**ఎల్లప్పుడును ప్రభువునందు ఆనందించుడి, మరలా చెప్పుదును, ఆనందించుడి. ★**

ఒకడు ఈ సంవత్సరము ప్రభువు సంవత్సరమంటాడు. మరొకడు ఈ దినమే ప్రభువుదంటాడు. ఇంకొకడు 40 రోజుల ఉపవాసములు, ఆరాధనలు అంటాడు. లేకుంటే దేవుని సన్నిధిలో నీవు లేవంటాడు.


2


గర్వం పోయేది జ్ఞానంతోనే
-కందాడై రామానుజా చారులు
ప్రముఖ హైందవ పండితులు


సైతాను అన్నీ దోచుకోగలడేమోగాని నీకు దేవునికి మధ్య ఉన్న సంబంధాన్ని మాత్రం దోచుకోలేడు
- సామ్యూల్ ఆర్. పట్టా
హైద్రాబాద్


అందంగా లేదని అమ్మని, కోపంగా ఉన్నాడని నాన్నని ఎవరైనా వదిలేసుకుంటారా.
- రవితేజ, నిప్పు సినిమాలో

సంచలన సువార్తికుడు, రచయిత, జర్నలిస్టు రెవ.టి.ఎ. ప్రభుకిరణ్ గారి
సాక్షి క్రైస్తవ ఆధ్యాత్మిక వ్యాసాల పుస్తకం
ఆకాశ ధాన్యం
(ప్రతి ఆదివారం సాక్షి దిన పత్రికలో ప్రచురమవుతున్న క్రైస్తవ వ్యాసాల సంకలనం)


'ఆకాశ ధాన్యం' తో పాటు మరో 2 పుస్తకాలు,
ప్రభుకిరణ్ పాడిన క్రైస్తవ గీతాల CD
పోస్టేజితో సహా కేవలం రూ. 350/- మాత్రమే.
కింది బ్యాంక్ అకౌంట్‌లో జమచేసి
మీ అడ్రసు పోస్టు కార్డుపై రాసి పంపండి
లేదా MO చేయండి
SBI : T. Prabhu Kiran
A/c No : 352 7888 0828
(Old MLA Qrts Branch,Hyderabad)
వివరాలకు :
09502828025
T.A. Prabhu Kiran, Flat No. 406, Imperial Castle APTS, Narayanguda, Hyderabad - 500 027

# దెయ్యాలున్నాయా? చూచారా!



క్రీ॥శ॥ మొదటి శతాబ్దం అనగా అపొస్తులులు (యేసు శిష్యుల) తర్వాతి కాలంలో ఎవరైనా, ఎక్కడైనా దెయ్యాలను చూచినట్లు చరిత్రలో దాఖలాలున్నాయా? కనీసం మీ తాతముత్తాతలు, తండ్రులైనా చూచారా? చూచామని చెప్పినవారి 'మాటలను' నమ్మి వారు మీతో దెయ్యాలు ఉన్నాయని చెప్పి ఉండొచ్చు. నిజం తెల్సుకోవడానికో చిన్న పరిక్ష వారికి పెట్టండి. మీరంటే మీ తండ్రులకు, తాత ముత్తాతలకు ఎంతో ప్రేముంటుంది. మీ శ్రేయస్సునే వారు ఎల్లప్పుడూ కోరుతారు. చావుని ఎట్టి పరిస్థితుల్లోనూ వారు కోరరు. కాబట్టి మీపై వారికున్న ప్రేమను బట్టి వారిని నిజం చెప్పమనండి. అప్పుడు వారు మీ కీడును కోరలేక ఎవరో చెప్పిన అబద్ధాన్ని వీడి, మీ పైనున్న ప్రేమతో నిజం చెబుతారు. తాము దెయ్యాలను చూడలేదని! వారూ వీరూ చెబితేనే విన్నామని. అంతెందుకు ఇప్పటి వరకు మీరెప్పుడైనా చూచారా? నిజం చెప్పండి? చూడలేదు కదూ! అవును, నేనూ చూడలేదు!! – బ్రదర్ వైకెయార్


# తెలివితేటలకు చేపలే మందు!



మెదడు చురుగ్గా పనిచేయడానికి చేపల నుంచి అందే విటమిన్–డి ఎంతో సహకరిస్తుందంటున్నాయి తాజా అధ్యయనాలు. అందుకే చేపలను తరచూ ఆహారంలో చేర్చుకోవడంవల్ల బుద్ధి వికసిస్తుందని అధ్యయనం నిర్వహించిన శాస్త్రవేత్తలు అంటున్నారు. నలభైఏళ్లు దాటిన 3000 మందిపై జరిపిన పరిశోధనలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. నడివయసులో వచ్చే మతిమరుపును నివారించడంలోనూ చేపలు ఎంతో కీలక పాత్ర వహించడం విశేషమని మాంచెస్టర్ విశ్వవిద్యాలయ పరిశోధకులు 'డేవిడ్‌లీ' అంటున్నారు. దీన్నిబట్టి ప్రభువైన యేసు తన్ను వెంబడించేవారికి చేపలతోనే భోజనం పెట్టినట్లు బైబిల్లో చదువుతున్నప్పుడు క్రైస్తవులకెంతో సంతోషం కలుగుతుంది.

Living Word Theological College
College : Plot No. 152, Netaji nagar, Kapra, A. S. Rao Nagar, Hyderabad.T. S.
Office: # 101, YMCA Complex, Secunderabad - 500 003, T. S.
Are you Born Again and have the call of God upon your life?
Do you have Passion to win souls for Christ ?
Do you want to get thoroughly equipped by the word of God ?
Join now
Hurry Up...!! Limited Seats Available..!!
Register before its too late..!!
Courses Offered :
C. Th
B. Th
( Telugu & English Media)
Course Duration :
2 Years (Residential)
Eligibility :
S. S. C Pass, Intermediate and Above.
For Application & Prospectus Contact :
Registrar
040 - 27804433
Our specialities :
Highly qualified & experienced professors
Homely Atmosphere,
On field training, fully equipped Library
For more details contact : Rev. Dr. Dhanraj Kota, Director, 9849272313



ప్రొఫెసర్ పి.శామ్ కుమార్
డైరెక్టర్ ఎ.పి.బైబిల్ థియోలాజికల్ యూనివర్సిటి,
గాజువాక, విశాఖపట్నం, ఎ.పి.
స్వచ్ఛమైన వాక్యం వినాలని ఉందా.. అయితే ప్రతిరోజు శుభవార్త టి.వి.లో
వాక్యాన్వేషణ
కార్యక్రమాన్ని చూడండి!
నిరీక్షణ టి.వి.లో
ప్రతిరోజు మధ్యాహ్నం
1:30 ని॥ లకు
వివరములకు : 9 666 444 222



## పరలోక రాజ్యానికి మూడు మెట్లు
## 1. విశ్వాసం 2. శ్రమలు 3. క్రియలు.

– బ్రదర్.పి.యస్.సింగ్, (భీమిలి)

(మొదటి పేజీ తరువాయి) ఇలా ఒక్కొక్కరు ఒక్కో విధంగా 'వారికి నచ్చేట్లు' విశ్వాసులకు బోధించేస్తుంటారు. అట్టివారు 'దేవుని ఇష్టాన్ని' తమ జీవితాల్లో ఎప్పటికి నెరవేర్చలేరని ఘంటాపథంగా చెప్పగలను. ఎందుకంటే వారంతా మూసబోధకులు. మనుష్యులు కల్పించిన ఆచారములను అభ్యసించెడి వారు. క్రైస్తవనాడు పాఠకులు అలా ఉండరాదన్నదే మా కోరిక. అట్టి వారందరూ దుర్బోధకులే సుమా! వారు చెప్పినట్లు ఒక దినమో, ఒక సంవత్సరమో లేక కొన్ని దినాలో దేవుని ఆరాధించాలని వారికెవరు చెప్పారు? మునుపటి తరం మనుష్యులే గదా! బైబిల్లో దేవుడెక్కడా అలా చెప్పలేదు. ఎల్లప్పుడు ఆనందించుమన్న వాక్యం పైన మీరు చదివారు. మూసబోధకులు యేసు, మోషేలు 40 దినాలు దేవునితో ఉన్నారుగదా అనొచ్చు. యేసు దేవుని ఆత్మవలన అపవాదితో శోధించబడుటకెళ్లారు. మరి వీరూ అలాగే వెళ్తున్నారా?




మోషే దేవుని ఆజ్ఞలు తెచ్చేందుకు వెళ్లాడు. మరి వీరేం తెస్తారు? ఆలోచించాలి.

మీ గురించి మీ పిల్లల గురించి ఏడువుడి అని యేసు చెబితే కాదు కాదు మేము నీ గురించే ఏడుస్తామంటూ బయల్దేరేస్తున్నారు విశ్వాసులను. అట్టి వారిని పొగడేందుకు కొందరు భజన పరులు వారి చెంత ఉంటారు. అట్టి వారెవ్వరికీ బైబిల్లో గల దేవుని ఉద్దేశమేంటో తెల్సుకోవాల్సిన అవసరంలేదు. ఆ అవసరమే వారికుంటే దేవుడు నిత్యమూ ఆరాధింపతగిన వారని విశ్వాసులకు తెలియజేసేవారు. తద్వారా క్రైస్తవులందరూ బైబిలు ద్వారా దేవున్ని దినదినం ఎరుగుతూ నిత్యమూ ఆరాధించేవారే. నిత్యము దేవుని ఆరాధించువారు కొందరేనన్నది ఎవరికి వారే ఆలోచించుకుంటే సులువుగానే తెలుస్తుంది. దేవుని ఆరాధించు విధానాన్ని ప్రభువైన యేసుక్రీస్తు ఇలా తెలిపారు.. ఆత్మతోను, సత్యము(వాక్యము)తోను దేవుని ఆరాధింపవలెనన్నారు. ఇప్పుడు చెప్పండి, దేవునిని మీ ఆత్మతో ఆరాధించుటకు సమయాన్ని, సందర్భాన్ని నిర్ణయించుకొనే అధికారం మీకెవరిచ్చారు? మీ అవసరాలకైతే సమయం సందర్భాల్లేకుండా అన్ని తీర్చమని అడుగుట లేదా? ఆలోచించాలి.

మీకో న్యాయం, దేవునికో న్యాయమా? ఆయన మీ అక్కరలు మీ కిష్టమైనప్పుడల్లా విని తీర్చాలా? అలాగే మీ కిష్టమైనట్లే మీకు నచ్చినప్పుడే ఆయనను ఆరాధిస్తారా? అప్పుడు, ఇప్పుడు, ఎల్లప్పుడూ మీ ఇష్టమేనా? మీ విషయంలోనూ మీ ఇష్టమే, దేవుని విషయంలోనూ మీ ఇష్టమేనా! ఇదేం న్యాయం? తండ్రియైన దేవున్ని మన ప్రభువైన యేసు ఆరాధించని, ప్రకటించని సమయాన్ని సువార్తల్లో మనం చూడగలమా? చూడలేము! ఆయనకు దేవుడిచ్చిన సమయం అతి తక్కువ సంవత్సరాలు, కానీ మనలో అనేకులకు దేవుడిచ్చిన సమయంలో ఇప్పటికే ఎన్ని సంవత్సరాలు గడిచుంటాయి? ఆలోచించాలి! వారు ఇంకెప్పుడు ప్రకటిస్తారు! ప్రకటించాలంటే ముందుగా ఆయనను ఎరగాలి. అలా ఎరగాలంటే బైబిలు చదివి గ్రహించాలి. తామెరుగని వానిని ఎవరూ ప్రకటించలేరు. అలాగే తామెరుగని వారిని అవసరాలు తీర్చమంటూ అడుగుతున్న ప్రతివారు ముష్టివారు కాదంటారా? ఎందుకంటే మన ఇంటిముందు నిలబడి 'అడుక్కొనే' వారికి మనమెవరమో తెలియాల్సిన అవసరం లేదు. అదే 'అడిగి తీసుకోవాలంటే' మనమెవరమో తెలియాలి. 'అడుక్కోవడానికి' 'అడిగితీసుకోవడానికి' గల వ్యత్యాసాన్ని గుర్తించండి. ఇందులో మీరేకోవకు చెందుతారో పరీక్షించుకోవాలి. మనమెరిగిన వారియొద్దే మనమేదైనా అడిగి తీసుకోగలం. అలాగే వారూ మన యొద్ద తమకు కావల్సిన వాటిని అడిగి తీసుకోగలరు. ఇలా ఒకరి సమృద్ధి మరియొకరికి ఉపయోగపడుతుంది. అలా ఉపయోగపడుట లేఖన నెరవేర్పని కొరింథీయులకు వ్రాసిన రెండవ పత్రికలో చూడగలం.

దేవుని అడిగే అర్హత కలిగి అడిగేవారికి ఏకొదువా ఉండదు. లోకంలో ధనమున్నా, లేకున్నా సమాధానముతో జీవిస్తారు. అందుకు కారకుడు సమాధానానికి అధిపతియైన యేసుక్రీస్తేనని గ్రహించాలి. దేవుడెవరో, ఆయన సంకల్పమేంటో, అదెలా నెరవేర్చుకున్నారో, అందుకు ఆయనేం చేసారో.. తద్వారా సమస్త జనులకు కలిగిన మేలు ఏంటో ఎరుగని వారు దేవుని గూర్చి ఎలా ప్రకటించగలరు. ప్రకటించుటకు అవసరమయ్యే వాటిని గూర్చి దేవుని ఎలా అడుగగలరు? ఆలోచించాలి! క్రైస్తవులమైన మనకో మహద్భాగ్యముంది.. అదే బైబిలు! బైబిల్లోగల దేవుని చిత్తాన్ని గ్రహిస్తుంటే ఆయనను ఆరాధించక ఉండలేం. కాబట్టి నిత్యము ఆరాధించగలం. తద్వారా మన పిల్లలకూ అదే అలవాటవుతుంది. అందువల్ల కుటుంబం ఆశీర్వదించబడుతుంది. అనేకులకు ఆశీర్వాదకరంగా మారుతుంది. దేవుడట్టి విధంగానే ప్రతి కుటుంబమూ ఉండాలని

ఆశిస్తున్నారని బైబిలు చెబుతుంది. కుటుంబములు దేవుని చిత్తానుసారంగా కలుగజేయబడినవి. ఆ కుటుంబములో మనమో భాగమవుట ఆయన సంకల్పం. అందునుబట్టి మనము 'దేవునికి స్తోత్రము' చెల్లింపబద్ధులం. మనం కుటుంబంతో సహ దేవుని నిత్యము ఆరాధిస్తే ఆయనచే నిర్మించబడిన మన శరీరము ఆయన చిత్తప్రకారము పాడవకుండా చూచుకొనుట ఆయనకు తగును. ఈ విషయాన్ని బైబిలును కలిగిన వారే ఎరుగకుంటే ఇక ఇతరులకెవరు చెప్తారు?! మనం కట్టిన నిర్మాణాలనే పాడవకుండా ఎప్పటికప్పుడు మనం పర్యవేక్షిస్తుండగా.. మరి ఘనమైన, ఆయన నిర్మాణాలమైన మనల్ని ఆయన పరిరక్షించడా? అది దేవునికి అల్ప విషయము. అది ఆయన ప్రణాళికలో ఓ భాగమే సుమా! కాబట్టి సర్వలోకులకు తండ్రియైన దేవుడు, మన ప్రభువైన యేసుక్రీస్తు నిత్యారాధకులే సుమా! అట్టి దేవున్ని బైబిల్లో వ్రాయబడిన వాటిని చదివి గ్రహించాలి. దాన్ని బట్టి మాత్రమే మనము నిత్యమూ ఆరాధించాలి. అలా కాకుండా మీకు నచ్చినట్లుగాని, మిమ్మల్ని నడిపే నాయకుల ఇష్టప్రకారం గాని ఆరాధించుట తగదు. అట్టివారు దేవునికిష్టులుకారు. ఎప్పటికీ కాలేరు. ఎందుకంటే అట్టివారి ఆరాధన వ్యర్థమంటోంది బైబిలు.

**– 'మీరు' నియమించిన 'మీ' పారంపర్యాచారముల వలన దేవుని వాక్యమును 'నిరర్థకము' చేయుదురు.**

కాబట్టి దైవచిత్తానుసారంగా ఆయనను, ఆయన కుమారుడైన యేసుక్రీస్తుని నిత్యము ఆరాధించు కోవలో అందరూ ఉండాలని ఆశిస్తున్నా. నిత్యారాధకులైన మన తండ్రియైన దేవునికి, ఆయన కుమారుడైన యేసుక్రీస్తుకి స్తోత్రము చెల్లిస్తున్నా.

వాక్యమైన యేసుని నిత్యం ఎరగండి, ఆరాధించండి.. అప్పుడే తండ్రియైన దేవున్ని సులువుగా ఎరుగగలరు, ఆరాధించగలరు. యేసుని ఎరిగితే.. దేవున్నెరిగినట్లే నని బైబిలు భరోసానిస్తుంది.

క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమపరుస్తున్నప్పుడు మనలో కొందరిలా ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. -ఎడిటర్

## ఆదికాండంలో.. ఆరు రోజుల వివరణ తప్పుకాదు



రెవ.డా.భాస్కరరాజు
విశాఖపట్నం

మనకు భూదినం 24 గంటలు అని తెలుసు. సూర్య చంద్రులు వల్ల రాత్రి పగలును కలిపి ఒక దినంగా పరిగణిస్తున్నాం. కాని, బైబిల్లో సూర్య చంద్రుల నిర్మాణానికి ముందే 'దినము' గడిచినట్లు రాయబడింది. అదెలా సంభవం? ఆలోచించాలి!

విజ్ఞానం విలసిల్లిన కొలదీ విశ్వంలో అనేక సంగతులను మనం గ్రహించగలుగుతున్నాము. భూమి రోజుకి, ఇతర గ్రహాల రోజులకు ఎంతో తేడా ఉందన్నది నేడు మనకు తెలుసు. ఒక్కో గ్రహానికి ఒక్కో రోజు. అన్ని గ్రహాల రోజులు 24 గంటలు కావు. కొన్ని గ్రహాలకు ఒక రోజంటే మన భూమికి సంవత్సరాలు గడిచిపోవాలి. ఈ తేడాలు నేటి దినాల్లో మనకు తెలుస్తున్నాయి. ఈలెక్కన సృష్టికి మొదట్లోనే చెప్పబడిన రోజులకు మన రోజులకు ఎంత తేడా ఉందో సులువుగా గ్రహించేందుకు ఆదికాండంలో

## ఆదికాండంలో చెప్పబడిన దినములు...
## 'భూ' దినములు కావు !

ఆరవ దినము ఏమేమి జరిగాయో చెప్పబడిన వాటిని వరుసగా చదివి గ్రహిస్తూ వాటి భావమును ఎరుగుదాం. ఆది 1:24లో పశువులను, పురుగులను, అడవి జంతువులను భూమి పుట్టించినట్లు చదువగలం. 26 వచనంలో 'నరుని (ఆదామును)' చేసినట్లుంది. ఆదాముచే 6వ, దినముననే సృష్టించబడిన 'వాటన్నిటికి' పేర్లను పెట్టించుటకు వాటిని ఆదాము నొద్దకు దేవుడే రప్పించినట్లు, ఆదాము వాటికి పేర్లు పెట్టినట్లు మనం ఆది 2:18 నుంచి చదువగలం. భూమ్మీదగల జంతువులకు, పురుగులకు, పశువులకు అన్నింటికి పేరు పెట్టేందుకు భూసంబంధమైన రోజు అనగా 24 గంటలు సరిపోతాయా? ఆలోచించాలి! మనలో జ్ఞాపకశక్తి అధికంగా ఉన్నవారు 1000 వరకు పెట్టిన పేర్లు పెట్టకుండా పేర్లను పెట్టగలరేమోగాని, అంతకు మించి పెట్టాలంటే ఎంతో కష్టం. ఆ యా జంతువులు ఆదాము దగ్గరకు రావడానికి, ఆయన వాటికి పేర్లను పెట్టడానికి 'మన రోజు' చాలదని దీన్ని బట్టి ఎవరైనా సులువుగానే చెప్పొచ్చు. అంతేగాక ఆ ఆరవ రోజునే అవ్వ నిర్మించబడింది. ఆ తర్వాత ఏమేమి జరిగాయో, వాటికెంత సమయం పడుతుందో అవగాహన చేసుకుంటే చాలు. ఆ దినములు భూదినములు కావని సులువుగానే తెలుసుకోగలరెవరైనా!

## పరుగిడువేగమే- ప్రభువు వచ్చువేళాయే



శ్రీమతి డి.వివేకవతి.జో.
అధ్యక్షులు : తెలుగు బాప్టిస్ట్ చర్చ్
నెల్లిమర్ల, విజయనగరం.

కొమ్మల నడుమ రెమ్మలమీది కోకిలమ్మ నడిగా.
ఎవరు నేర్పారమ్మ నీకు? ఇంత వీనులవిందైన సుస్వర గానం?
నిన్ను- నన్ను సృజించిననిత్యనివాసి యెహోవ దేవుడేను సుమా.
విరజాజులనడిగా సిరిమల్లెలనడిగా
ఎవరు చెప్పారమ్మ మీకు? ఇంత సుగంధ పరిమళాలు వెదజల్లమనీ?
నిన్ను- సృజియించిన అతిసుందరుడు ఆత్మరూపి యెహోవా దేవుడేనమ్మా.
చుక్కలనడిగా, చుక్కలనడుమ జాబిల్లినడిగా,
ఎవరునింపారమ్మా? ఈ జిగులు వెలుగుల కాంతి రవముతోమిమ్ము?
నిను-నన్ను సృజియించిన అపర తేజోమయుడు నీతిభాస్కరుడు యెహోవా దేవుడేను సుమ్మా
హరిణమునడిగా, నాట్యమయూరమునడిగా
ఎవరిచ్చారమ్మ మీకు? ఇంత సౌందర్యములూరు చక్కదనాల సొగసులు?
నిన్ను-నన్ను సృజించిన- మహిమా ప్రభావములతో అలరారు ఆది దేవుడేహోవ సుమ్మా.
కొమ్మకొసనున్న జుంటితేనెపట్టునడిగా.
ఎక్కడివమ్మనీకు? ఇంత కమ్మదనాల తీయదనాలు?
నిన్ను-నన్ను సృజించిన- పరలోక జీవవృక్ష ఫలదాత యెహోవా దేవుడేనమ్మా.
గూడబాతు నడిగా గువ్వనడిగా.
ఎవరు నేర్పారమ్మ మీకు? ఈ బుడిబుడి నడకల వడివడి అడుగులు?
నిన్ను-నన్ను కంటిపాపలా కాపాడు కమనీయ సృష్టికర్త యెహోవా దేవుడేను సుమ్మా.
ఇంతరుణీయత తన సృష్టికీయంగ
తన ఊపిరిఊది, స్వరూపమిచ్చి మానవాళిని బ్రోచి
తన్ను అంగీకరించిన వారికి, నిశ్చయముగా-జీవకిరీటమొసగి
పసిడిసౌధాలనడుమ, ప్రభువే ప్రకాశించు దీపకాంతులనడుమ
స్థలమసిద్ధముచేయ వెడలె తండ్రి కడకు
ఇది ఎంత నమ్మదగిన సత్యవార్త!
లెమ్ము సోదరా లెమ్ము జాగుసేయకపరుగిడు
ప్రభునినమ్ము. ఆ ప్రభువేవచ్చువేళాయే అక్షయరూపమివ్వ!

## నమ్మాలి మీరు..!

నా జనులలో దుష్టులున్నారు... వారి యిండ్లు కపటముతో నిండియున్నవి, దాని చేతనే వారు గొప్పవారును ఐశ్వర్యవంతులును అగుదురు. వారు క్రొవ్వి బలిసియున్నారు. అంతేకాదు అత్యధికమైన దుష్కార్యములు చేయుచున్నారు... అట్టి వారిని చూచి నేను శిక్షింపకయుందునా? అట్టి జనులకు ప్రతి దండన చేయకుందునా? ★

చదివారుగా! అది దేవుని మాట. నెరవేరక తప్పదు. ఇప్పటికే అట్టివారెందరో నశించిపోయారు. ఇంకా అనేకులు యేసుక్రీస్తు సేవ పేరున ధనాన్ని సంపాదించి గొప్పవారై విలాసాలు వెలగబెడుతున్నారు. నశించిపోయినవారి కోవలో వీరు చేరకూడదన్నదే మా కోరిక. కాబట్టి దేవుడు శిక్షింపక మునుపే అట్టి ఐశ్వర్యవంతులు మేలుకొనాలని తెలియజేస్తున్నాం.

**ఆచరించాలి మరి..!**

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



# క్రమం X అక్రమం

సృష్టిలో ప్రతిదానికి ఓ క్రమం కన్పడుతుంది. ప్రతి దేశం అమలుపరచే రాజ్యాంగంకూడా ఓ క్రమ పద్దతిలో ఏర్పరచిందే. ఆ రాజ్యాంగాన్ని తూచ తప్పక అందరూ పాటిస్తే ప్రపంచమంతా సుఖశాంతులుంటాయి. ఆ క్రమానికి విరుద్ధంగా ప్రవర్తిస్తే అది అక్రమం.అలా ప్రవర్తించు వారిని శిక్షిస్తారు. మనకు తెలిసిందే. మనమేర్పరచుకున్న ప్రతి కట్టడ క్రమంగా అందరూ పాటించుట విశ్వశాంతికి కారణమవుతుంది. అనేకులు ఆయా కట్టడలను బేఖాతరు చేస్తూ తమ ఆధిక్యానికై ప్రాకులాడుట చూస్తుంటాం. తద్వారా మరెందరో ఇబ్బంది పడుటా చూస్తున్నాం. ఆధిపత్యపోరుకై ప్రయత్నించువారు కట్టడను మీరక తప్పదు. అలాంటి మనస్తత్వమే వారికి శావి జీవితంలో నామరూపాల్లేకుండా చేస్తుందన్నది చరిత్ర సత్యం. చరిత్ర వర్తమానంలో ఎవరికైనా పాఠమవ్వాలే గాని గుణపాఠం కారాదన్నది గమనార్హం. చరిత్రను పాఠంగా నేర్చుకున్న ప్రతివారు తమ బ్రతుకుల్లో క్రమం తప్పరు. అందుకై అహర్నిశలు శ్రమిస్తారు. సృష్టిలో కన్పించే క్రమం నిరంతరం మనకు కనువిప్పు కలుగజేస్తూనే ఉంటుంది. గమనించి ఆచరిస్తే సరి! సృష్టే 'క్రమం'తప్పితే... వినాశనమే మిగిలేది. అందుక్కారణం కూడా మన 'అక్రమమే' అంటున్నారు పర్యావరణ వేత్తలు. దేవుడు తన వాక్యమునకు ఓ క్రమం ఏర్పరచారన్నది బైబిలు స్పష్టీకరించింది. అంటే దేవున్నెరుగుటకూ ఓ క్రమముంది. లేకుంటే అక్రమము విస్తరించి దేవుని ఎవరూ ఎరుగలేరు. ఇహ, పరలోకసంబంధాల్లో 'క్రమం' అన్నది ప్రాముఖ్యమైంది. దాన్ని మీరిన వారందరూ 'అక్రమం' చేయువారే! అక్రమం విస్తరించుట చేత అనేకుల్లో ప్రేమచల్లారునని యేసుక్రీస్తు కచ్చితంగా తెలిపారు. దేవుని సృష్టిలో ప్రతి జీవరాశిలోను మనయెడల క్రమం తప్పని విధానంతో ప్రేమను చూడగలం. దేవునిచే మనకివ్వబడిన సృష్టి అధినాయకులమైన మనలో ప్రేమే లేకుంటే...? జరిగే తీవ్ర పరిణామాలు వ్రాసేందుకు ఈ రాతలు సరిపోవు! ప్రేమను పెంచుకుందాం.. పంచుకుందాం. ప్రతి విషయాలోను క్రమాన్ని ఎరుగుతూ మన బ్రతుకుల్లో అమలుపర్చుకొనేందుకు నిరంతర ప్రయత్నంలో నిమగ్నమౌదాం! అట్టివారికి దేవుడే తోడుంటారు.

(ఇది మునుపటిదే! పాఠకుల కోరికపై కొద్దిపాటి మార్పులతో మరలా ఇవ్వడమైంది.)

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.


'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

# దేవుని జ్ఞానం – మానవ విజ్ఞానం

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



భూమ్మీద పుట్టిన ప్రతీమనిషికి కొంత వయస్సునుంచే ఆలోచించే గుణం మొదలౌతుందని మనకు తెలుసు. కొందరికైతే ఎంత వయస్సు వచ్చినా ఆలోచించే విధానం మాత్రం తక్కువగానే ఉంటుంది. మరికొందరిలో చిన్న వయస్సు నుంచే ఆలోచించే తీరు ఉంటుంది. అది లోకాన్ని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. దీనికి కారణం వారి మెదడులో గల కణాల సంఖ్య అధికంగా ఉండుటయేనని, తద్వారా వారికి ఆలోచించే విధానం రెట్టింపు స్థాయిలో ఉంటుందని శాస్త్రవేత్తలు చెప్తుంటారు. మనిషిలో ముఖ్య భాగమైన మెదడును గూర్చి ఇప్పటికీ పరిశోధనలు సాగుతూనే ఉన్నాయి. భూమ్మీద పుట్టిన వారిలో ఆలోచన విధానం నూటికి ఐదు నుంచి ఏడు శాతమేనని శాస్త్రవేత్తలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. అత్యధికంగా పది శాతం మాత్రమే ఆలోచించగలరని వారి పరిశోధనల ద్వారా తెలిపారు. ఇలా ఆలోచించేవారు కూడా తక్కువేనని చెబుతున్నారు. దీన్ని బట్టి చూస్తే... మనిషి తన ఆలోచనా విధానం పూర్తి స్థాయిలో వినియోగించుట లేదని అర్ధమౌతుంది. మనిషి 10 శాతం మాత్రమే ఆలోచనా మేథశక్తులను వినియోగించి ఎన్నో అద్భుతాలు చేయుట చూస్తున్నాం. అదే పూర్తిగా అంటే 100 శాతం మేర తన మేథాశక్తిని వినియోగిస్తే..? ఆలోచించుటకే అతి కష్టంగా ఉంది కదూ! ఈ 10 శాతం ఆలోచనలోనే మంచి కార్యాలు ఎన్నైతే ఉన్నాయో అంతకు సరితూగేలా చెడు కార్యాలు కూడా ఉన్నాయనుట నిస్సందేహం. అది సత్యదూరం కాదు. అందుకు ఆధారాలు కావాలా? అయితే చదవండి...

మొన్నటివరకు ప్రపంచంలోనే అతి పెద్దవైన కట్టడాలు అమెరికాలోని ట్విన్ టవర్స్. ఈ రెండు టవర్స్‌ను కట్టుటకు ఎంతో ప్రయాసపడియుంటారు. ఇంజినీర్స్, ఆర్కిటెక్చర్స్, ఆ దేశ అధ్యక్షులు ఇంకా ఎంతోమంది కూలీలు, మరనేకవిధాల సాంకేతిక పరిజ్ఞానవంతులు పాల్గొనే ఉంటారు. ఆ రెండు టవర్లకోసం ఎంతో శ్రమించే ఉంటారన్నది నిర్వివాదం. వారి ఆలోచనలకు ప్రతిరూపమే ఆ ట్విన్ టవర్స్. ప్రపంచంలోనే ఎంతో ప్రసిద్ధిగాంచినవి ఆ కట్టడాలు. వారి ఆలోచనా శక్తి వాటిని నిర్మించుటకు పూనుకొంటే, కొందరి ఆలోచన మాత్రం దానిని కూల్చుటకు వినియోగించారు. చివరకు వాటిని ఆ దేశ విమానాలతోనే ఢీకొట్టించి కూల్చేశారు. ఇది కడుశోచనీయం. విచారకరం. ఆలోచనలు మనల్ని ఎలా నడుపుతాయో చూసారు కదా! ఇప్పుడైన నమ్ముతారుగా.

కొందరి ఆలోచన అభివృద్ధికి నాంది పలికితే మరికొందరి ఆలోచన పతనానికి మూలరాయి అవుతుంది. ఆ కట్టడాలు కూలిపోయినప్పుడు ఎంతోమంది బాధపడ్డారు. అలాంటి కట్టడాలు ఇక ఉండవేమోనని తలంచినవారు లేకపోలేదు. గాని కట్టలేదా? దాన్ని తలదన్నేలా అనేక కట్టడాలు నిర్మించారు. అంటే కట్టడాలు నిర్మించొచ్చు. గాని ఆ కట్టడాల్లో నలిగిపోయి, మాడిపోయి, కొందరైతే గుర్తుపట్టలేనటువంటి స్థితుల్లో ఉన్న మనుష్యుల సంగతి ఏంటి? వారిని మళ్ళీ ఎవరైనా నిర్మించగలరా? ఎప్పుడూ ఆ కట్టడాలను గురించే మట్లాడుకున్నారే గాని ఆ ప్రమాదంలో ప్రాణాలు విడిచినవారి గురించి వారి కుటుంబ సభ్యులే తప్ప మరెవరైనా పట్టించుకున్నారా అంటే లేదనే చెప్పాలి. ప్రతి సంవత్సరం అది కూలిన దినాన ఓ నిముషం మౌనం పాటించుట తప్ప ఈ ప్రపంచం వారిని గుర్తుంచుకున్నదంటే నమ్మబుద్ధికాదు. దేవుడు తన ఆలోచనతో ఎంతో సుందరంగా మనిషిని రూపుదిద్ది భూమ్మీదకు పంపితే ఆ మనిషిని ఆయుధంగా మార్చి మానవబాంబుగా తయారు చేస్తున్నారు. దేవుని కోసం మనిషి బ్రతకాలన్నది దేవుని ఆలోచన. గాని ఆ మనిషినే మారణహోమానికి ప్రతిరూపంగా మారుస్తున్నారు. ఇది ఎంతవరకు న్యాయం? ఒకసారి ఆలోచించండి. తాను నిలబడి మరో నలుగురికి మంచి చేయాల్సినదిపోయి, తాను పోతూ నలుగురిని తీసుకుపోవాలన్న దుర్మార్గపు ఆలోచన ఎంతవరకు సమంజసం? అది దైవచిత్తమా?! ఎన్నటికి కాదు, కానేరదు. దేవుడు మనలను బ్రతికిస్తున్నది మన తోటివారిని దేవునిలో బ్రతికించాలని. అది గ్రహించండి. లేకుంటే దేవుని దగ్గర ఎవరికైనా శిక్ష తప్పదు. అది భూమీపై కొంతైతే చనిపోయిన తర్వాత అనంతమని బైబిలు చెప్తుంది. జాగ్రత్త సుమా! మనం భూమ్మీద తప్పుచేస్తే కొంత కాలమే శిక్ష. మధ్యలో మంచివారిగా జీవిస్తే గుర్తించి విడుదల చేస్తుంటారు. గాని దేవుని దగ్గర విడుదల అనేదే ఉండదు. అనంతకాలం నిత్యనరకాగ్నిలో మండుట ఖాయం. గమనిస్తారు కదూ.

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**
చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 9490266640 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 410 / 1 / 2, Ambedkar Nagar, Arilova,
Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9490266640

# దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం



బిషప్.ఎం.ఎ.పాల్

దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం అనగా అద్వితీయ సత్య దేవుని గూర్చిన అనుభవ జ్ఞానము. ఇట్టి దేవుని గూర్చిన జ్ఞానము మాత్రమే మానవ సమాజాన్ని సంపూర్ణముగా మార్చి వేయగలదు. ఇట్టి దేవునితో సహవాసము ఒక వ్యక్తి జీవితాన్ని రూపాంతరపర్చగలదు అనుట నిస్సందేహం.

ఒక సామెత : **'ఆరు నెలలు సహవాసము చేస్తే వారు వీరు అవుతారట'.** అట్లే ఒక వ్యక్తి దేవునితో సహవాసము కలిగి జీవించినట్లయితే దైవత్వాన్ని ఆపాదించుకొనగలడు. కామ, క్రోధ, లోభ, మోహ, మద, మత్సరములు లేనివాడు దేవుడని; అలాంటి వ్యక్తియే పూర్ణ పురుషుడని గ్రహించుచున్నాము. పాపరహితుడైన దేవాది దేవునితో సరియైన సంబంధ బాంధవ్యములోనికి ఒక వ్యక్తి వచ్చినప్పుడు ఆ జీవితం ఎంతో ధన్యమవుతుంది. ఇట్టి దేవునితో అతి సన్నిహిత సంబంధ బాంధవ్యము మానవుని ఒక ఉన్నత స్థాయికి హెచ్చింపజేస్తుంది.

ఈనాడు సమాజాన్ని పాపము ఎంతగా నాశనము చేయుచున్నదో గ్రహించుచున్నాము. మానవుని అంతరంగములో దాగియున్న, పాప స్వభావము ఎంత శక్తివంతముగా పని చేయుచున్నదో మనము గమనించుచున్నాము. అరాచకము, అక్రమము మరియు అవినీతి మానవత్వపు విలువలను సర్వనాశనము చేయుచున్నవి. ఈ హేతువు చేత సమాజములో అశాంతి, అసమాధానము దినదినము ఊహకు అందని రీతిలో అధికమౌచున్నవి.

ఈనాడు మన సమాజములో నైతిక విలువలను గ్రహించలేని అంధత్వములో జీవించుచున్నది. ఒక వ్యక్తి జీవిత పరిస్థితులలో అలసి, నిరాశ, నిస్పృహలో కృంగిపోయి జీవితాన్ని అంతము చేసుకొనే విషాద పరిస్థితులు కోకొల్లలు. ఇట్టి దేవుని గూర్చిన అవగాహనలేని ఈ తరం ఎంతటి భయానక పరిస్థితులలో ఉన్నదో గ్రహించుచున్నాము. ఇట్టి దారుణ పరిస్థితులకు గల ఏకైక కారణము 'మానవ అంతరంగములో దాగి ఉన్న పాపమే'. పాపముచేసిన మానవుడు, దేవుడు నిర్దేశించిన (నిర్ణయించిన) మహిమను కోల్పోవుచున్నాడు. కావున దేవుని మహిమను కోల్పోవునట్లు చేయు ప్రతీదీ పాపమే.

1. **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** పతనమయిపోయిన మానవత్వాన్ని పునరుద్ధరించి ఒక ఉన్నత స్థాయికి హెచ్చించుచున్నది. మానవునికి మంచి, చెడు, విచక్షణ జ్ఞానము ఉన్నప్పటికిని, మంచి చేయాలని ఆశ ఉన్నప్పటికిని చేయలేక, చేయరాని కీడును చేస్తూ సమాజాన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నాడు.

యూదుడైన పౌలు ఆనాటి కాలములో ఒక మహా పండితుడు. దేవుని ధర్మశాస్త్రాన్ని ఎరిగినవాడు, బోధింప సామర్ధ్యము కలిగినవాడు; ఆనాటి సమాజంలో ఒక ప్రత్యేకమైన స్థానము కలిగినవాడు; అయినప్పటికిని **"అయ్యో! నేను ఎంత దౌర్భాగ్యుడను? ఇట్టి మరణమునకు లోనగు శరీరము నుండి నన్నెవడు విడిపించును?"** అని విలపించినాడు. దానికి గల కారణము తన శరీర అవయవములలో ఉన్న పాపనియమమే అని దైవ ప్రత్యక్షత ద్వారా గ్రహించినాడు.

2. **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** "క్రీస్తుయేసునందు జీవమునిచ్చు ఆత్మ నియమము ద్వారా" మానవుని అంతరంగములో దాగియున్న భయంకరమైన పాప నియమము నుండి విడుదల చేసి దైవ స్వభావములో పాలిభాగస్తులనుగా చేయుచున్నది. దేవునికి మానవునికి గల అడ్డుగోడలను నిర్మూలము చేసి సమ్యైక్యతను కలుగజేయుచున్నది. మానవుని దైవస్వరూపములో పాలివానిని చేయుచున్నది.

3. **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** మానవుని అంతరంగములో నిజమయిన ఆనంద, సమాధానములను కలుగజేసి, సమాజములో దీవెనకరమైన జీవన విధానాన్ని ఉత్పత్తి చేయుచున్నది.

4. **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** మానవుని అంధకారమయమైన అజ్ఞానములో నుండి విడిపించి వెలుగు మయమైన జ్ఞానోదయములోనికి నడిపించుచున్నది.

5. **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** మానవుని మూర్ఖత్వములో నుండి విడుదల చేయుచున్నది.

6. **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** మానవుని అంతరంగములో పశ్చాత్తాపాన్ని కలుగజేసి దైవచిత్తానుసార మైన దు:ఖము ద్వారా రక్షణార్థమైన మారుమనస్సు పుట్టించి, సన్మార్గమునకు నడిపించుచున్నది.

7. **దేవుని గూర్చిన అనుభవ జానమే** సర్వమానవ సమైక్యతను గూర్చిన అనుభవ జ్ఞానములోనికి నడిపించే ఏకైక మార్గము.

8. **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** అస్థిరమైన లోకములో జీవిస్తున్న మానవునికి సమృద్ధి జీవముతో కూడిన స్థిరమైన జీవనశైలి అనుగ్రహించుచున్నది.

9. **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** పాపము ద్వారా వచ్చు బానిసత్వములో నుండి విడుదల చేసి నిజమైన ఆత్మీయ స్వాతంత్ర్యాన్ని అనుగ్రహించుచున్నది.

10. **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** పతనమయిన స్థితిలోనుండి విడిపించి దైవ సమానమైన పరిపూర్ణతలోనికి ఎదిగించుచున్నది.

11. **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** మానవత్వపు 'నిత్య విలువలను' గ్రహింపచేయగల సామర్ధ్యమును కలుగజేయును.

12. దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం వలన దైవశక్తి విడుదలై పాపపంకిలమైన మానవునికి విజయవంతమైన, ఫలభరితమైన, శాశ్వతమైన, పరసంబంధమైన జీవన విధానమును అనుగ్రహించును.

దేవుని మహిమ నిమిత్తమై తాను నిర్మించబడియున్నాననే అవగాహన కలిగినప్పుడు మానవుడు ఈ సమాజానికి ఎంతో క్షేమాభివృద్ధిని కలుగజేయగలడు. మానవత్వపు విలువలను గ్రహింపజేసి దైవత్వములోనికి నడిపించగల సామర్థ్యము **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** మాత్రమే కలుగజేయగలదు.

**"దేవుని (దైవత్వము) సర్వ సంపూర్ణత క్రీస్తులో ప్రత్యక్షపరచబడినది"** అని మన భారతదేశ ప్రథమ అధ్యక్షులైన డా॥సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు చెప్పిరి.

సర్వమానవ పాప పరిహారము నిమిత్తము యేసుక్రీస్తు తన రక్తాన్ని చిందించి, మరణించి, పునరుత్థానుడై లేచి జీవించుచున్నాడు. ఆయన మాత్రమే మానవునికి దైవత్వాన్ని అనుగ్రహించినాడు. ఒక వ్యక్తి దైవత్వాన్ని గుర్తించగలిగినట్లయితే దేవునికి మానవునికి గల అతి శ్రేష్టమైన సంబంధాలను గుర్తించి శాంతి సమాధానము కలిగి జీవించగలడు. పాపము మానవుని దేవునితో గల సహవాసము నుండి వేరు చేయుచున్నది. అయితే దైవజ్ఞానము మానవునికి - మానవునికి, దేవునికి - మానవునికి గల సంబంధాన్ని స్థిరపరచుచున్నది. కులతత్వాన్ని, మతతత్వాన్ని, ప్రాంతీయ తత్వాన్ని, జాతి విబేధాలను ఛేదించి శాంతి సమాధానాలు అనుగ్రహించి ఏకైక కుటుంబముగా దేవుని కుటుంబముతో పాలిభాగస్తులనుగా చేయగల సామర్థ్యము **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానములోనే** యిమిడియున్నది.

"ఘనతనొందియుండియు బుద్ధిహీనులైనవారు నశించిన జంతువులను పోలియున్నారు". బుద్ధిహీనత మానవత్వాన్ని దైవత్వములోనికి అడుగిడనీయకుండ ఆటంకపరచుచున్నది మనము గ్రహించుచున్నాము.

మానవునితో సహవాసము అతిభయంకరమైన క్రూర మృగముల మీద ఎంతో ప్రభావం చూపగలిగితే; ఇక **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** ద్వారా కలుగు దైవసహవాసము మానవ సమాజాన్ని ఇంకెంతగా ప్రభావితము చేయగలదో గమనించండి.

**"దేవుని స్వరూపియైయున్న క్రీస్తు మహిమను కనుపరచు సువార్త ప్రకాశము వారికి ప్రకాశింపకుండ నిమిత్తము, ఈ యుగ సంబంధమైన దేవత అవిశ్వాసులైన వారి మనోనేత్రములకు గ్రుడ్డితనము కలుగజేసెను." 2 కొరింథీ 4:4**

అయితే **"మనము చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మనలను పిలచిన వాని గుణాతిశయములను ప్రచురముచేయు నిమిత్తము ఏర్పరచబడిన వంశ"**మై యున్నాము. మనము దేవుని సంతానమే; దేవుడే మన తండ్రి. సమస్త మానవాళి ఒకే కుటుంబము; మనమందరము సహోదరులము అని గ్రహింపజేయగల ఏకైక మార్గమే **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం.**

ప్రకృతి సంబంధమైన జ్ఞానము యిహలోక సంబంధమైన నదియు, దయ్యముల జ్ఞానమునై యున్నది. ఈ జ్ఞానము మానవునికి అంధత్వము కలుగజేయుచున్నది. ఇది సత్యమును గ్రహింపనియ్యదు సరికదా! సత్యమును ఎదిరింపజేయుచు నిత్యమరణానికి నడిపించుచున్నది. అయితే దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం యథార్థమైనదై చీకటిలో నుండి, అసత్యములో నుండి, మరణములో నుండి మానవులను విడిపించి వెలుగు మయమైన, సత్యమయమైన, జీవమయమైన సర్వసత్యములోనికి నడిపించుచున్నది. మన పూర్వీకుల హృదయాక్రందన ఇదియే అని గ్రంథములు తెలియజేయుచున్నవి.

అనాది కాలము నుండి మానవుడు దేవుని కొరకు వెతుకులాడుచునే ఉన్నాడు. అయితే **రక్తము చిందిస్తేనే కాని పాపక్షమాపణ పొందలేము** అను నిర్ధారణకు వచ్చి పాపపరిహారార్థమై బలులు అర్పిస్తూ ఉన్నాడు. వేలకొలది జంతువుల బలులచే చిందింపబడిన రక్తము ద్వారా మానవజాతికి విమోచన నేటికీ కలుగలేదు. పక్షులయొక్కయు, జంతువులయొక్కయు రక్తము పాపక్షమాపణ కలుగజేయలేదు. **"అయితే దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను"** యోహాను 3:16

కార్ల్‌మార్క్స్ ఒక విశిష్టమైన సంగతి చెప్పాడు. "Christianity, especially in the Protestant form is an ideal religion to remake the characters destroyed by sin." క్రైస్తవ్యం (ప్రత్యేకంగా ప్రొటెస్టంటు క్రైస్తవ్యం) పాపం చేత చెడిపోయిన మనిషి యొక్క ప్రవర్తనను సరిచేయగలిగిన ఆచరణబద్ధమైన మతం.

మానవుడు దేవునికి విరోధముగా పాపము చేయుచూ దైవత్వాన్ని ప్రత్యక్ష పరచలేక దానికి భిన్నముగా రాక్షసత్వాన్ని ప్రత్యక్షపరుస్తున్నాడు. దేవుడు తన దైవత్వాన్ని లోకమునకు ప్రత్యక్షపరుచుటకు, పతనమయిన మానవత్వాన్ని తిరిగి పునరుద్ధరించుటకు, ఆక్షేపించుటకు అవకాశములేని విధముగా ఈ లోకములో ప్రత్యక్షమయ్యాడు. దైవభక్తిని గూర్చిన మర్మమేదనగా - **దేవుడే సశరీరుడుగా ప్రత్యక్షుడాయెను, ఆత్మ విషయమై నీతిపరుడని తీర్పునొందెను, రక్షకుడని జనముల మధ్య ప్రకటింపబడెను; లోకమునందు నమ్మబడెను, ఆరోహణుడై తేజోమయుడయ్యెను.**

నేటి దినాలలో మతము పేరిట మారణహోమం సృష్టించే మత ఛాందస్సులు అనేకమంది ప్రపంచ వ్యాప్తంగా భయానకమైన పరిస్థితులను కలుగజేస్తున్నారు. ఒక విధముగా మతము మానవునికి - మానవునికి మధ్య బలమైన గోడలను నిర్మించి, విషపూరితమైన ద్వేషాన్ని రగిలించుచున్నది. దైవత్వపు అనుభూతిని పొందలేక, మానవత్వపు విలువలును మరచి, సాటిమానవుని సహోదరునిగా గుర్తించలేక శత్రుభావనతో జీవించే వ్యక్తిత్వాన్ని ప్రభావితం చేసి మార్చగల గొప్ప శక్తి **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం**లోనే ఉద్భవించే (అగాపే) ప్రేమ, మతము, మానవాతీతమైన దైవిక త్యాగపూరిత ప్రేమ, మతము, మానవ జ్ఞానము సమాజానికి ఇట్టి ప్రేమను అందించుటలో పూర్తిగా విఫలమైనది.



ప్రాంతాలు మనకు ఆశీర్వాదాన్ని ఇవ్వలేవు. వాటిని సృజించిన వాడు ఇవ్వగలడు

– రెవ.డా.వి.రంగరాజు (హిందూపూర్)

**యేసుక్రీస్తు** సిలువలో ప్రత్యక్షపరచిన త్యాగపూరితమైన ప్రేమద్వారా నేటికీ కోట్లాది హృదయాలను జయించి, మానవ జీవితాలకు నిజమైన శాంతి సమాధానాలను అనుగ్రహించుచున్నాడు. యేసుక్రీస్తును తన స్వంత రక్షకునిగా స్వీకరించే ప్రతివ్యక్తి జీవితంలో ఈ దేవుని ప్రేమ ప్రత్యక్షపరచబడుచున్నది.

నేటి దినాలలో కోట్లాది మంది ప్రజల హృదయాలలో నుండి పెల్లుబికివచ్చే కొన్ని ప్రాముఖ్యమైన ప్రశ్నలకు జవాబులు ఇవే :

1) అదృశ్యుడైన దేవుడు ఎవరు?

జ) సశరీరుడుగా ప్రత్యక్షమైన యేసుక్రీస్తే.

2) దేవుని నివాసస్థలము ఎక్కడ?

జ) పరిశుద్ధపరచబడిన మానవ అంతరంగం.


3) మానవుడు దేవుని దృష్టిలో నీతిమంతుడుగా జీవించగడా?

జ) యేసుక్రీస్తు మరణం, ఆయన చిందించిన రక్తం, మానవుని పాపమునుండి మరియు పాప ఫలితము నుండి విడుదల చేసి నీతిమంతునిగా చేయుచున్నది.

4) మానవుడు మరణించిన తరువాత జీవించగలడా?

జ) మానవ చరిత్రలో ఈ ప్రశ్నకు సమాధానం చెప్పగలిగేవారు ఎవ్వరూ లేరు. కారణం మరణం అందరిపై ప్రభుత్వం చేస్తుంది. **యేసుక్రీస్తు పునరుత్థానమే** దీనికి జవాబు.

యేసుక్రీస్తు నిన్న నేడు ఏకరీతిగా ఉన్నవాడు. మరణపుముల్లును విరిచినవాడు; సమాధిని ఖాళీ చేసినవాడు; మానవునికి మోక్షరాజ్యం (స్వర్గం) ప్రసాదించగలిగినవాడు. ఆయన సర్వశక్తుడు, సకలము చేయగలవాడు. ఆయనలో జీవించువారు మరణముపై పూర్తి అధికారము పొందుతారు.




స్నేహితులారా! 'నేను' అనే 'అహం' దేవునికి - మానవునికి, మానవునికి - మానవునికి మధ్యగల సత్సంబంధాలను క్షీణింపజేస్తుంది. కావున 'అహం' విషయంలో జాగ్రత్తపడదాం. ప్రియమైన సోదర సోదరీమణులారా! రండి, త్వరపడండి.

1) దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం ద్వారా మన సమాజంలోని దుష్టత్వమును రూపుమాపుదాం.

2) దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం ద్వారా మన సమాజంలోని సకల పరిస్థితులలో మార్పును తీసుకొద్దాం.

3) ఈ సత్యాన్ని మన సమాజానికి చూపిద్దాం, నేర్పిద్దాం, అందరికి తెలియజేద్దాం. ఈ సత్యం మాత్రమే సకల బంధకాలలో నుండి ప్రజలను విడుదల చేస్తుంది.

Let us build a better society so that our future generations may live in peace & Harmony.

మన భావితరాలు సంపూర్ణ ఆనందముతోను, నిత్యము సుఖముతోను శాంతి సమాధానాలతో నివసించులాగున దైవికసమాజాన్ని నిర్మించుటలో సర్వశక్తిగల దేవుడు, సత్య స్వరూపియగు దేవుడు ఈ పత్రికను చదివి, ప్రతిస్పందించు వారికి మరియు మనకందరికి దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం కలుగజేయాలని నా ఆకాంక్ష, నా ప్రార్థన.

## దేవుని పిల్లల లక్షణం..!

క్రైస్తవులు ఎవరికైనా ఇవ్వాల్సింది డబ్బైనా, మరేదైనా వారొచ్చి అడిగితే ఇస్తారా? వారిని పలుసార్లు తిప్పించుకుని ఇస్తారా? వారిని పిలచి ఆదరించి ఇస్తారా? లేక వారి దగ్గరకెళ్లి ఇస్తారా? మొదటి రెండు ప్రశ్నలకు సరిపోయినవారు సాతాను పిల్లలు! చివరి రెండు ప్రశ్నలకు సరిపోయిన వారు దేవుని పిల్లలు!! నానా విధములైన 'పరిచర్యల' ద్వారా మనం పొందే ప్రతి 'చిన్న' మేలుకూ తగిన విధంగా స్పందించాలి. దాన్ని కలిగించిన 'ప్రతి పరిచర్యకు' చాతనైనంత మట్టుకు సహకరించాలి. వారడిగితే కాదు ఇవ్వాల్సింది, అడక్కమునుపే ఇచ్చుటే క్రైస్తవ్యం. క్రీస్తు బైబిలు ద్వారా మనకదే నేర్పారు. అపొస్తలులు ఎవర్నీ అడగలేదని రాయించారు దేవుడు. ఆ మాటే తీర్పు తీరుస్తుందని భయభక్తులతో క్రైస్తవ్యాన్ని మన బ్రతుకుల్లో లోకానికి చూపాలి. మన బిడ్డలకూ ఆ మాదిరే దీవెనకరమౌతుంది. ఏమంటారు?

అవునా? కాదా?

5 క్రైస్తవనాడు ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక 16-31 మార్చి, 2016

# శ్రమ, బాధల్లో ఓదార్పుకో సాక్ష్యం హన్నా జీవితం



డా.లూక్
విశాఖపట్నం

**బై**బిల్ గ్రంథమందు అనేకమంది స్త్రీలను దేవుడు తన పరిచర్యలో (పనిలో) వాడుకున్నట్లుగా చూస్తాము. అయితే ఒక స్త్రీని గూర్చి ధ్యానము చేద్దాము. ఆవిడెవరో కాదు కాని హన్నా!

ఎఫ్రాయము మన్యము నందు రామతయిమ్సోలేము పట్టణము నందు ఎల్కానా నివసించేవాడు. ఆయనకిద్దరు భార్యలుండేవారు. మొదటి భార్య హన్నా, రెండవ దాని పేరు పెనిన్నా. ప్రతీ ఏట బలి అర్పించుటకు షిలోహునకు ఎల్కానా తన భార్యయైన పెనన్నా మరియు పిల్లలతో పాటు హన్నా కూడా తీసుకెళుతున్నారు. హన్నా ప్రతీయేటా ఈ సందర్భములో ఏడ్చుచూ వస్తుంది. ఎందుకంటే హన్నాకు పిల్లలు లేరు.

బైబిల్‌లో మనము చూస్తే హన్నాకు ఉన్న సమస్య పెద్దదే. కారణము భర్త దగ్గర ఆమె ప్రేమ, ఆదరణ పొందలేకపోతుంది, కుటుంబములో గౌరవము లేనిదానిగా ఉంటుంది. సమాజములో గుర్తింపు లేని దానిగా 'గొడ్రాలు' అనే నిందను మోస్తాఉంది. ఆ దినాలలో పిల్లలు యెహోవా ఇచ్చిన ఆశీర్వాదమునకు గుర్తుగా ఉంటుంది. **ఆదాము తన భార్యయిన హవ్వను కూడినప్పుడు ఆమె గర్భవతియై కయీనును కని యెహోవా దయవలన నేనొక మనుష్యుని సంపాదించుకొన్నాననెను (ఆది.4:1) కుమారులు యెహోవా అనుగ్రహించు స్వాస్థ్యము గర్భఫలము ఆయన ఇచ్చు బహుమానమే (కీర్తనలు 127:3)**

హన్నా బాధ మనుష్యులకు చెప్పుకుంటే తీరేది కాదని ఆలోచన చేసి షిలోహులోని **దేవుని మందిరములో దేవుని సన్నిధిలో ప్రార్థన చేసే స్త్రీగా ఉంది.** బహుదు:ఖ క్రాంతురాలై తన వేదన, ఆ బాధ ఆవేదన హృదయములో ఉన్నదంతా ప్రభు సన్నిధిలో మొర పెట్టుకుంది. (1 సమూయేలు 1:10) హన్నా నా ఆత్మను యెహోవా సన్నిధిని కుమ్మరించుకొనుచున్నాను అంటుంది. ఆమె బాధ, శ్రమ, ఆవేదన తీర్చగలిగినవాడు ఆ దేవుడొక్కడే అన్న విషయం గుర్తించింది. దైవ సన్నిధిలో విలపిస్తుంది.

**యెహోవా ఆమెను జ్ఞాపకము చేసికొనెను (1 సమూ1:20).** దేవుడు హన్నా ప్రార్థన విన్నాడు. ఆ ప్రార్థన ఆమె యొక్క హృదయ వేదన విని, ఆమె అడుగుతున్న (కుమారుడు) విషయములో ఉద్దేశ్యమును గుర్తించాడు. ఆమె బాధను ఉద్దేశ్యమును గుర్తు చేసుకున్న దేవుడు ఆమెకు ప్రతిఫలమివ్వడానికి జ్ఞాపకము చేసుకున్నాడు. హన్నా ఇంతకాలము ఏ కుటుంబము మధ్యలో ఏ సమాజము మధ్యలో తను తల యెత్తుకొనలేక, అగౌరవముగా చూడబడిందో అక్కడే దేవుడు ఆమెను ఆశీర్వదించాలని జ్ఞాపకము చేసుకున్నాడు.

**హన్నా నేను యెహోవాకు మ్రొక్కుకొని వీనిని అడిగితిని ననుకొని వానికి సమూయేలను పేరు పెట్టెను (1 సమూయేలు 1:20).** హన్నా దేవుని వలన ఒక బహుమానము పొందుకున్నది. ఒక స్వాస్థ్యము పొందుకుంది. అదే బాలుడైన సమూయేలు. సమూయేలును పొందుకున్న హన్నా నా నిందను నా అవమానాన్ని దేవుడు తీసివేసాడనే ఆనందముతో షిలోహు మందిరమునకు బల్యర్పణ ఇవ్వడానికి ఈసారి ఎంతో సంతోషముతో వెళ్ళింది.

**హన్నా - నేను ఆ బిడ్డను యెహోవాకు ప్రతిష్ఠించుచున్నాను. తాను బ్రతుకు దినములన్నిటిని వాడు యెహోవాకు ప్రతిష్ఠింతుడని చెప్పెను. ఆ విధముగా సమూయేలును యెహోవాకు ప్రతిష్ఠించి దైవజనుడైన ఏలికి అప్పగించెను. బాలుడైన సమూయేలు ఏలీ యెదుట యెహోవాకు పరిచర్య చేయుచుండెను (1 సమూయేలు 3:1).** హన్నా ఏ మాట అయితే దేవునికి ఇచ్చినదో ఆ మాట ప్రకారము చేసినది.

పై విషయాలను ఆలోచన చేస్తే హన్నా ఆమె యొక్క శ్రమ, దు:ఖములో ఉన్నప్పుడు, యెహోవా వద్దకు వచ్చి మొఱ్ఱ పెట్టి ఆమె ఆత్మను యెహోవా సన్నిధిలో క్రుమ్మరించుకునినప్పుడు ఆమె మొఱ్ఱను బట్టి దేవుడు ఆమెకు కుమారుడ్ని ఇవ్వగా తిరిగి హన్నా సంతోషము ఆ బాలుడ్ని దేవునికి ప్రతిష్ఠించింది.

హన్నావలె నీకుండే శ్రమ, బాధను బట్టి దేవుని సన్నిధిలో నీవుండి మొఱ్ఱ పెట్టితే నీ ఆత్మను ఆయన సన్నిధిలో క్రుమ్మరించగలిగితే, హన్నాకు తన ఫలమును దయచేసిన దేవుడు ఈ దినము నీకు కూడా ప్రతిఫలమివ్వడానికి నీ శ్రమ, దు:ఖము తీసివేయడానికి చూస్తున్నాడు. సహోదరీ ! నీవు సిద్ధమేనా.

దేవుడు మిమ్మును దీవించు గాక ఆమెన్.

# తండ్రియైన దేవుడు - కుమారుడైన దేవుడు

యేసుని తండ్రి అనుట, తండ్రి కుమార పరిశుద్ధాత్మ ఒక్కరే అనుటా దుర్బోధే! **ఇద్దరూ ఒక్కరే అన్నది దుర్బోధ!**



పాస్టర్
శివశంకర్ లాజరస్
విశాఖపట్నం

'దేవుడు' - ఈ పదం ప్రపంచాన ఉన్న ఆస్తికులందరికి అత్యున్నత మైనది. ఒక్కో భాషలో అక్షరాలనుబట్టి పలుకుటలో మార్పులుండవచ్చు. కాని, ఆ అక్షరాల 'భావం' మాత్రం ఒక్కటే అన్నది నిజం.

లోకాన జనులు తమకు కష్టనష్టాలొస్తే - దేవుడా మాకేంటి ఈ స్థితి అనుట వింటుంటాం. మనమూ అనేకసార్లు అనే ఉంటాము కదా! దేవుడు సర్వజనులకు తండ్రి అని బైబిలు చెబుతుంది. అందువల్ల జనులు కష్టాలతో 'దేవుడు' అని తనకు మొర్రపెట్టినప్పుడు వారికి ఆదరణ కలుగుతుంటుంది. సాక్ష్యాల ద్వారా వారు ఆ సంగతి తెలుపుతుంటారు. లోకంలో ఏదో ఓ పేరుతో దేవున్ని కొలిచేవారు సహితం తమ బాధల్లో ఆ పేరున దేవున్ని పిలువక, దేవుడా అనే పిలుస్తుంటారు. తామ కష్టనష్టాలను తెలుపుతుంటారు. అవి తీరిన తర్వాత మాత్రం ఎవరైనా తమ పూజించే దేవుని పేరుకు ఆ ఘనతను ఆపాదించుటా చూడగలుగుతున్నాం. కష్టాలొస్తే దేవుడు; తీరిన తర్వాత 'దేవుడు' అనేపదం మాయమై పేరు వచ్చి చేరుతుంది. క్రీస్తుని నమ్మకమునుపు మనమూ ఎన్నో సార్లు ఇలా చేసేఉంటాం. ఆలోచించాలి! ఇదో అంశం. ఇది అందరికీ వర్తిస్తుంది.

ఇక మరో అంశం క్రైస్తవులకు సంబంధించినది. క్రైస్తవుల్లో చాలామంది తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్ముడు ఒక్కరే అని నమ్ముతారు. ఇది చాలా తప్పు. తండ్రియైన దేవుడు వేరు, కుమారుడైన యేసుక్రీస్తు వేరని బైబిలంతా కనబడుతున్నా గ్రహించకపోవుట బాధాకరం. అందుకు కారణం - మనకు ముందు తరం వారు విదేశీయుల మాటల్ని ప్రామాణికంగా తీసుకుని చేసిన బోధలే! వాటివల్లే క్రైస్తవ్యంలో 'తండ్రి, కుమారులు ఇద్దరు కాదు, వారొక్కరే అన్నది ప్రబలిందని అనేకులు చెబుతుంటారు.

ఇది చదివిన తర్వాతైనా మీరు బైబిలు పరిశీలించి చదవాలని కోరుతున్నా. తండ్రి తండ్రే, కుమారుడు కుమారుడే! దీన్ని నమ్మని వారందరు యేసుని, అపొస్తలులుని అబద్ధీకుల్ని చేస్తున్నారని ఎరగాలి. యేసు అనేక సందర్భాల్లో తండ్రిని గురించి చెప్పారు. తండ్రిని, నన్ను ఎరిగితేనే నిత్యజీవమనీ యోహాను సువార్త 17:3లో చెప్పారు. అలాగే పౌలు, ఇతర శిష్యులూ తమ పత్రికల్లో తండ్రి, కుమారులిద్దరి గురించి విడిగానే వ్రాసారు. అవన్నీ అబద్ధాలేనా? అలా అనాలంటే ఎంత తెగింపు ఉండాలి? ముందుతరం వారలానే చెప్పారు, మాకదే చాలు అనుకోవడాన్ని బైబిలు ఒప్పదు. చదువుల్లో మార్పు, జీవన విధానంలో మార్పు చూపుతున్నారు. శాస్త్రవేత్తలు సహితం ప్రతిపాదించిన పాత సిద్ధాంతం తప్పని తర్వాతి దినాల్లో నిరూపించబడితే, మనలో అనేకుల్లా భేషజాలకుపోకుండా ప్రపంచానికి ప్రస్తుతం ఎరిగిన దాన్నే చెబుతున్నారు. మన చుట్టూ అందరూ ఆఖరుకి మనలో అనేకులు సహా 'సత్యము' నిరూపించబడినప్పుడు నమ్ముతున్నారు. మార్పు చూపుతున్నారు. అనవసర ఆధిక్యతలకై వెంపర్లాడేవారే మార్పునొందక వివాదాలు రేపుతుంటారు. 'సత్యము' ఏం చెబుతుందో దాన్ని చెప్పేవారు పెద్దవారైనా, చిన్నవారైనా, పురుషులైనా, స్త్రీలైనా ఎటువంటి బేధం చూపకుండా నమ్మాల్సిందే.

క్రైస్తవుల్లో 'తండ్రియైన దేవుడు - కుమారుడైన దేవుడు' ఒక్కరే అని బోధించేవారందరూ ఆ ఇద్దరూ వేర్వేరని ఎంత వేగంగా గ్రహిస్తే వారికంత మేలు. తద్వారా 'సత్యము' మరింతగా అవగాహన చేసుకునేందుకు వారందరికి అవకాశముంటుంది. చాలా చోట్ల వాక్యవ్యతిరేక బోధలు సాగుటవల్ల వాటినిబట్టి ఇతరులు బైబిలును తప్పంటున్నారు. దేవుడని చెప్పబడిన వాక్యాన్ని ఎవరు తప్పుపట్టినా అందుక్కారణము మనలో అనేకులు బోధించే దుర్బోధలే!

# 'కాలం' లెక్క!



## విశ్వం ఆవిర్భవించి 15 వందల కోట్ల సంవత్సరాలైందని శాస్త్రజ్ఞుల లెక్క !

మన గుండె కొట్టుకొనేది ప్రతి సెకనుకు ఒకసారని మనకు తెలిసిందే! కాలాన్ని విశ్వం పుట్టుకవరకు శాస్త్రజ్ఞులు లెక్కించుటకు సెకనుని ఎన్నో వంతువరకు వాడుకొంటున్నారో తెలిస్తే ఆశ్చర్యం వేయక మానదు. ఆ లెక్క చూద్దామా మరి..!

- ❑ మన గుండె కొట్టుకొనే కాలం - **సెకను**
- ❑ కనురెప్పపాటు అంటే సెకనులో పదో వంతు - **డెసి సెకను**
- ❑ మెరుపు మెరిసే వేగం సెకనులో వందో వంతు - **సెంటీ సెకను**
- ❑ కెమేరాలో ఫిల్ము ఎక్స్‌పోజు అయ్యేది సెకనులో వెయ్యివ వంతు - **మిల్లి సెకను**
- ❑ సెకనులో పదిలక్షవ వంతు - **మైక్రో సెకను**
- ❑ కంప్యూటర్ రెండు 'నానో సెకన్ల' కాలంలో సాఫ్ట్‌వేర్ ఆదేశాన్ని గ్రహిస్తుంది. సెకనులో వంద కోట్లవ వంతు - **నానో సెకను**
- ❑ ఒక సెకనులో లక్ష కోట్లవ వంతు - **పికో సెకను.**

పికో సెకను కొలిచే పరిజ్ఞానం మనకుంది.

# తమ కీర్తికై.. ప్రాకులాట!



బ్రదర్ మూర్తి జేమ్స్
విశాఖపట్నం

**త**న కృపామహిమకు 'కీర్తి' మనం తేవాలన్నది దేవుని కోరిక. మనయెడల అది ఎంతో గొప్పగా ఉంది. దాన్ని అనేకమంది బోధకులు గమనించకో లేక గమనించినా తమ కీర్తి పెరుగుటకు అది ఆటంకమౌతుందనో భావిస్తున్నారు. దేవునికి కీర్తి కలిగేందుకు మనల్ని ఏర్పాటు చేసుకుంటే దాన్ని తోసిరాజని బోధకులు తమ కీర్తికోసం చేయని ట్రిక్కులుండవు. ఇక విశ్వాసులకు దేవుని మాటలోగల భావం ఏం తెలుపుతారు? దేవుని మాటెలా ఉందో చదివి దాని భావాన్ని గ్రహించాలని కోరుతున్నా.. తన ప్రియుని (యేసు) యందు తాను ఉచితముగా మనకనుగ్రహించిన తన కృపామహిమకు 'కీర్తి' కలుగునట్లు, తన చిత్తప్రకారమైన దయా సంకల్పముచొప్పున, యేసుక్రీస్తు ద్వారా తనకు కుమారులునుగా స్వీకరించుటకై... (ఎఫెసీ 1:4). దేవునికి 'కీర్తి' కలిగించేందుకు యేసునందు మనల్ని 'దయ'తో దేవుడు ఏర్పాటు చేసుకుంటే, దాన్ని ఎరుగక తమ 'కీర్తి' కోసం వెంపర్లాడే వార్ని ఏమనాలి? వారందరు వాక్య వ్యతిరేకులు. అంటే? సాతాను సంబంధీకులే అన్నది తెలుసుకోవాల్సిన అవసరం నేటి దినాల్లో అత్యవసరం. లేకుంటే వాక్యంలో బలపడని విశ్వాసులు వారి హంగూ ఆర్భాటాలకులోనై తమకున్నది మరింత పోగొట్టుకునే అవకాశముంది. ఏ బోధకుడైనా / బోధకురాలైనా తమ కీర్తికై ప్రాకులాడుతున్నారా? లేక పైన వాక్యంలో చెప్పబడినట్లు దేవుని 'కీర్తి'కై పాటుపడుతున్నారా అన్నది ఎవరికి వారు పరీక్షించుటే ఉత్తమం. లేకుంటే హంగూ ఆర్భాటాల వల్ల ఆ యా బోధకుల మాయలో పడుట ఖాయం. యేసు శిష్యులైన అపొస్తులులు, పౌలు, తదితరులంతా దేవుని 'కీర్తి'కై బ్రతికారు. దానిముందు వారి బ్రతుకు ఎలా గడించిందో కూడా తెలియలేదు. మరి నేడనేకమంది సేవకులు తమ 'కీర్తి'కై తమ బ్రతుకున హంగూ ఆర్భాటాలను చూపుతున్నారు. యేసు శిష్యులకు, వీరికి సేవలో ఎంత తేడా? గమనించాలి!

పరిశుద్ధాత్మన్ని 'పావురము' గా అనగా ఓ 'పక్షి' గా మార్చిన పూర్వతరం వారికి, దాన్నే 'గుడ్డి' గా అనుసరిస్తూ ఇప్పటికీ చెబుతూ, టివిల్లో చూపుతున్న వారిని ఏమనగలం? బైబిల్లో "నా సేవకుని కంటే 'గుడ్డివాడెవడు' అని దేవుడన్నట్లు" మనం అనగలం! ఇంకా ఏమనగలమో బ్రదర్ వైకెయార్ రాబోయే 'క్రైస్తవనాడు' పేపర్లలో వివరిస్తారు ఆ యా బోధకుల(?) ఫోటోలతో సహా! చదివి వీలున్నంత మందితో ఆ యా విషయాలు పంచుకోవాలని కోరుతున్నాం - వాక్యాసక్తిపరులు, తెలుగు రాష్ట్రాలు.

# శరీరకార్యములు



డా.జాయ్ చెరియన్
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైద్రాబాద్)

రక్షింపబడిన విశ్వాసులు శరీరకార్యములను విసర్జించి ఆత్మానుసారముగా జీవించాలి. పరిశుద్ధ గ్రంథములో ఆత్మకార్యములు ఏమిటో శరీరకార్యములు ఏమిటో స్పష్టముగా తెలియజేయబడినవి. వాక్యమును అనుసరించి నీలో శరీరకార్యములు ఉంటే వాటిని విడిచిపెట్టి, శరీరమును దాని యిచ్ఛలతో కూడ సిలువ వేసి పరిశుద్ధాత్మతో నింపబడి ఆత్మానుసారముగా నడుచుకోవాలి.

**'నేను చెప్పునదేమనగా ఆత్మానుసారముగా నడుచుకొనుడి, అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు. శరీరము ఆత్మకును ఆత్మ శరీరమునకును విరోధముగా ఆపేక్షించును. ఇవి యొకదానికొకటి వ్యతిరేకముగా ఉన్నవి గనుక మీరేవిచేయ నిచ్ఛయింతురో వాటిని చేయకుందురు. శరీరకార్యములు స్పష్టమైయున్నవి; అవేవనగా, జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, అభిచారము, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు, భేదములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితో కూడిన ఆటపాటలు మొదలైనవి. వీటిని గూర్చి నేను మునుపు చెప్పిన ప్రకారరము ఇట్టివాటిని చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరని మీతో స్పష్టముగా చెప్పుచున్నాను. క్రీస్తుయేసు సంబంధులు శరీరమును దాని యిచ్ఛలతోను దురాశలతోను సిలువవేసి యున్నారు.'**

– గలతీ 5:16,17,19–21,24

శరీరమునకు ఆత్మకును మధ్య ప్రతిదినము యుద్ధము జరుగుతూనే ఉంటుంది. ఈ నిరంతర పోరాటములో నీవు శరీరముపై విజయము పొందాలంటే పరిశుద్ధాత్మ శక్తితో నింపబడాలి. శరీరకార్యములను నెరవేర్చేవారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకోలేరు; నరకపాత్రులవుతారు. శరీరకార్యములలో ఏ పాపము నీలో ఉన్నా నీ ఆత్మీయజీవితమును పాడుచేస్తుంది. కావున నీవు వీటిని తొలగించుకోవాలి.

**<u>1) జారత్వము :</u>** వివాహమునకు ముందు, వివాహానంతరం జరిగించే అక్రమ లైంగిక సంబంధమైన పాపములన్నీ జారత్వము క్రిందకే వస్తాయి. జారత్వము వలన కుటుంబములు పతనమైపోతాయి. జారత్వము జరిగించువాడు కేవలము బుద్ధిశూన్యుడు, తన స్వనాశనమును కోరుకొనువాడని వాక్యములో ఉంది. అనుదినము వార్తలలో అక్రమ సంబంధములు కలిగియుండి వ్యభిచారము జరిగించే వారిని గూర్చి చూస్తూనే ఉంటాము. జారత్వము నిన్ను నాశనము చేస్తుంది గనుక జారత్వమునకు దూరముగా పారిపోవాలి.

**<u>2) అపవిత్రత :</u>** పాపపు తలంపులు, శరీరేచ్ఛలు సహజముగా ప్రతి మానవునిలో కలుగుతూనే ఉంటాయి. వాటిని నెరవేర్చుకుంటూ పోతే నీలో అపవిత్రత చోటు చేసికుంటుంది. రక్షింపబడిన దేవుని బిడ్డలు యేసురక్త ప్రోక్షణలో శరీరేచ్ఛలను చెరపట్టి బంధించి నీ హృదయములు పవిత్రముగా కాపాడుకోవాలి.

**<u>3) కాముకత్వము :</u>** ఈ రోజుల్లో చూస్తే హోమోసెక్సువాలిటి, లెస్బినిజమ్ వంటి స్వలింగ సంపర్కము అనే పాపములు విస్తారముగా జరుగుతున్నాయి. ప్రజలు కామముతో కళ్లు మూసుకొని కామాంధులై వ్యభిచార పాపము చేస్తున్నారు. సొదొమ గొమొఱ్ఱలతో ప్రజలు ఈ విధమైన పాపము చేయుటవలన దేవుడు అగ్ని గంధకములతో ఆ ప్రదేశమును కాల్చివేశాడు. అది అంత భయంకరమైన పాపము. కాముకత్వమును నీ హృదయములో నుండి తొలగించుకోవాలి.

**<u>4) విగ్రహారాధన :</u>** విగ్రహారాధన అంటే చెక్కబడిన విగ్రహములకు సాగిలపడటము మాత్రమే కాదు గాని దేవునికన్న ఎక్కువగా వేటిని ప్రేమించినా అవి నీ హృదయములో విగ్రహాలుగా నిలిచిపోతాయి. కాబట్టి నీ పూర్ణహృదయ ముతో పూర్ణాత్మతో దేవునినే ప్రేమించాలి. ఆయనే పూజనీయుడు, యుగయుగములకు దేవుడైయున్నాడు.

**<u>5) అభిచారము :</u>** అభిచారమంటే మంత్రశక్తులను ఆశ్రయించడము. ఇట్టి పాపములను విడిచిపెట్టి సజీవుడైన జీవముగల దేవునినే ఆశ్రయించాలి. ఆయన ఎంతైన నమ్మదగిన దేవుడు. సర్వశక్తి గలిగిన దేవుడు. ఆయనకు అసాధ్యమైనది ఏదీలేదు. అందుకే దావీదు భక్తుడు దేవుడే నా ఆశ్రయము, ఉన్నత దుర్గము, రక్షణ శృంగము నా కొండ నా కోట ఆయనే అంటున్నాడు. దయ్యపు శక్తులైన మంత్ర తంత్రములు శకునములు నాశ్రయించకుండ దేవునినే ఆశ్రయించాలి.

**<u>6) ద్వేషము :</u>** విశ్వాసులలో ద్వేషము ఉండకూడదు. నీ హృదయం ప్రేమతో నింపబడాలి. యేసు ప్రభువు ఎవరినీ ద్వేషించలేదు. కాబట్టి నీవు ఎప్పుడూ ఎవరిమీద ద్వేషమును ఉంచుకోవద్దు. భార్య భర్తల మధ్యలో అభిప్రాయ భేదములు వచ్చి ఒకరిని నొకరు గాయపరచుకున్నా వెంటనే మరచిపోవాలి. క్షమించాలి. ఒకరినొకరు ప్రేమించుకోవాలి. పరిచర్య చేయాలి. అప్పుడే దేవుని కృప నీ పిల్లల మీద, కుటుంబము మీద ఉంటుంది. కొందరు భార్యాభర్తలు ద్వేషించుకొంటే కొన్ని సంవత్సరములు మాట్లాడుకోకుండ ఉంటారట. ద్వేషమున్న చోట దేవుని ఆత్మకార్యములు జరుగువు కాబట్టి ద్వేషము నీలోనుండి తొలగించుకోవాలి.

**<u>7) కలహము :</u>** ద్వేషమున్నచోట కలహము ఉంటుంది. కలహమునకు దూరముగా ఉండుట నరులకు ఘనత అని వాక్యంలో ఉంది. ఇంట్లో కలహించకూడదు. ఎవరైనా కలహిస్తే నీవు మౌనంగా ఉండి ప్రార్థించే దైవశక్తి పొందాలి. భార్యా భర్తలిద్దరు కలహిస్తే పిల్లలు ఏమైపోతారు. ఇంటి వాతావరణం అసమాధానముతో నిండిపోతుంది. అట్టి కుటుంబములపైకి దేవుని కనికరము ఎలా వస్తుంది? భర్త కలహిస్తే భార్య మౌనంగా ఉండి తగ్గించుకొని ప్రార్థించి క్షమాపణ అడిగితే దేవుని సమాధానము ఆ కుటుంబముపై దిగుతుంది. ప్రతి కుటుంబము పరలోకమునకు ప్రతిబింబముగా ఉండాలని దేవుడు ఆశిస్తున్నాడు. మాటకు మాట, దెబ్బకు దెబ్బ విశ్వాసులకు తగదు. వీటికి విశ్వాసులు దూరముగా ఉండాలి.

**<u>8) మత్సరములు :</u>** దేవుని బిడ్డలు ఏ వివాదములకు చోటివ్వద్దు. మత్సరమున్నచోట వివాదము, ప్రతి నీచకార్యముంటుంది. కావున నీవు వివాదములకు దూరముగా ఉండాలి.

**<u>9) క్రోధములు :</u>** కోపము వలన నీకు ఏ మేలు జరుగదు. నీవు కోపగించినప్పుడు నీ నరములు కండరములు బిగుసుకుంటాయి. బి.పి. ఎక్కువ అవుతుంది. నీ ముఖము వికారమయిపోతుంది. అందుకే కోపము మానుము; ఆగ్రహము విడిచిపెట్టుము; వ్యసనపడకుము అది కీడుకే కారణమని వాక్యంలో ఉంది. కాబట్టి కోపము విడిచిపెట్టి ఎల్లప్పుడు సంతోష సమాధానములతో జీవించాలి. చిన్న బిడ్డలు పోట్లాడుతారు; ఒకరినొకరు కొట్టుకుంటారు గాని మరుక్షణమే కలసిపోతారు. ఆలాగు చిన్నబిడ్డవలె నీ మనసు మారిపోవాలి.

**<u>10) కక్షలు :</u>** కొందరు ఎప్పుడో ఎవరో చేసిన తప్పును మనస్సులో పెట్టుకొని పగతో ప్రతీకారము తీర్చుకోవాలి. కక్ష సాధించాలనుకోవడం మంచిది కాదు. అది దైవ స్వభావమునకు విరుద్ధమైనది కాబట్టి నీలో నుండి తొలగిచుకోవాలి. అన్నిటిని వెంట వెంటనే మరచిపోవాలి. క్షమించాలి. నరుని కోపము దేవుని నీతిని నెరవేర్చదు.

**<u>11) విమతములు :</u>** విమతములు అంటే భిన్నాభిప్రాయములు. సాతానుడు విశ్వాసులను చెదరగొట్టుటకు నానారకములైన బోధలను వాని తంత్రములుగా వాడుతాడు. దేవుని వాక్యము ఏమి చెబుతుందో దానినే అనుసరించాలి. పరిశుద్ధాత్ముడే బోధకుడుగా, దేవుని వాక్యమే నీ బోధగా ఉండాలి. విమతములకు చెవి యొగ్గకూడదు.

**'మేము మీకు ప్రకటించిన సువార్తగాక మరియొక సువార్తను మేమైనను పరలోకమునుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించినయెడల అతడు శాపగ్రస్తుడవును గాక'.** – గలతీ 1:8

దేవుని వాక్యమునకు భిన్నముగా ఉన్న దేనినీ నమ్మకూడదు. వాక్యము నీ పాదములకు దీపముగా నీ త్రోవకు వెలుగైయున్నది. కాబట్టి దేవుని వాక్యము నుండి వైదొలగి విభిన్న బోధల తట్టు తిరుగవద్దు.

**<u>12) భేదములు :</u>** కొందరు ఇతరుల మధ్యలో విభేదముల పుట్టించడమే పనిగా పెట్టుకుంటారు. కుటుంబములలో, సంఘములలో భేదములు పుట్టిస్తు ఐక్యతను పాడుచేస్తారు. కుటుంబములోనైనా సంఘములోనైనా ఐక్యత ఉన్నప్పుడే దేవుని ఆశీర్వాదము, శాశ్వత జీవము ఉంటుంది. (కీర్తన 133) విభేదములు పుట్టించడము సాతాను స్వభావము కావున నీవు వీటికి దూరముగా ఉండాలి.

**<u>13) అసూయలు :</u>** ప్రేమ లేకుంటే ఈర్ష్య, అసూయలు చోటు చేసుకుంటాయి. ప్రేమయందు నిలిచియుండని వాడు మరణమందు నిలిచియుంటాడు. వాడు హత్య చేయుటకు కూడ వెనుకతీయడు. హృదయములోనున్న కల్మషము వానిని ఆ విధముగా నడిపిస్తుంది. నీ మాటలు, క్రియలు, ప్రవర్తన మారిపోతుంది. కాబట్టి నీ హృదయంలో నుండి అసూయను తొలగించుకొని హృదయం ప్రేమతో నింపుకోవాలి.

**<u>14) మత్తతలు :</u>** మద్యముతో మత్తులై యండకూడదని వాక్యం తెలియజేస్తుంది. విశ్వాసులు ఆత్మపూర్ణులై యుండాలి. విశ్వాసులు త్రాగుడుకు దూరముగా ఉండాలి. త్రాగినప్పుడు మత్తులో మునిగి వివేచన కోల్పోయి చేయరాని కార్యములు చేస్తావు; మాట్లాడకూడని మాటలు మాట్లాడుతావు. త్రాగుడు అనే బలహీనత వలన అనేక కుటుంబములు కూలిపోతున్నాయి.

**'ఎవరికి శ్రమ? ఎవరికి దు:ఖము? ఎవరికి జగడములు? ఎవరికి చింత? ఎవరికి హేతువులేని గాయములు? ఎవరికి మంద దృష్టి? ద్రాక్షారసముతో ప్రొద్దుపుచ్చువారికే గాదా, కలిపిన ద్రాక్షారసము రుచిచూడ చేరువారికే గదా. ద్రాక్షారసము మిక్కిలి ఎఱ్ఱబడగును. గిన్నెలో తళతళలాడుచుండగను త్రాగుటకు రుచిగా నుండను దానివైపు చూడకుము పిమ్మట అది సర్పమువలె కరచును. కట్లపామువలె కాటువేయును. విపరీతమైనవి నీ కన్నులకు కనబడును. నీవు వెఱ్ఱిమాటలు పలుకుదువు. నీవు నడిసముద్రమున పండుకొనువానివలె నుందువు. ఓడకొయ్య చివరను పండుకొనువానివలె నుందువు. – నన్ను కొట్టినను నాకు నొప్పి కలుగలేదు. నామీద దెబ్బలు పడినను నాకు తెలియలేదు. నేనెప్పుడు నిద్ర మేల్కొందును? మరల దాని వెదకుదును అని నీవనుకొందువు.** – సామెతలు 23:29–35

త్రాగుబోతులు దరిద్రులవుతారు కాబట్టి త్రాగుడు అలవాటు నీలో నుంటే దానిని విడచిపెట్టాలి.

**<u>15) అల్లరితో కూడిన ఆటపాటలు :</u>** పెద్ద శబ్దముతో మ్యూజిక్, సినిమా పాటలు పెట్టుకొని పోకిరిచేష్టలు చేస్తు అల్లరితో కూడిన ఆటపాటలు విశ్వాసులకు తగవు. ఇటువంటి కార్యములున్న చోట దేవుని ఆత్మ ఉండాదు.

**'మనము పోకిరిచేష్టలు, దురాశలు, మద్యపానము, అల్లరితో కూడిన ఆటపాటలు, త్రాగుబోతుల విందులు, చేయదగని విగ్రహపూజలు మొదలైనవాటియందు నడుచుకొనుచు, అన్యజనుల ఇష్టము నెరవేర్చుచుండుటకు గతించిన కాలమే చాలును.'**

–1 పేతురు 4:3

ఈ రోజులలో క్రైస్తవుల శుభకార్యములలో పెళ్లిళ్ల, పుట్టిన రోజులలో సినిమా పాటలు, అల్లరితో కూడిన ఆటపాటలుండటము సిగ్గుచేటు. రక్షింపబడిన తరువాత అన్యజనులవలె ఉండకూడదు. ప్రాచీన స్వభావమును విడచి నవీన స్వభావము ధరించుకోవాలి. నీ జీవితములో నీ ఇష్టము కాదు దేవుని చిత్తము నెరవేర్చాలి. గొఱ్ఱె, శరీరమునకు ఏదైనా మురికి అంటితే ఏదైనా చెట్టుకుగాని గోడకుగాని దాని శరీరమును రుద్దుకుంటూ మురికిని వదిలించుకుంటుంది. అంత వరకు అది నెమ్మదిగా ఉండదు. విశ్వాసులు గొఱ్ఱెలతో పోల్చబడ్డారు. నీకు ఏదైనా అపవిత్రత, లోకమాలిన్యము అంటుకుంటే యేసురక్తములో కడుగబడి పరిశుద్ధపరచబడాలి.

పైన పేర్కొనబడిన శరీర కార్యములలో ఏదీ విశ్వాసులలో ఉండకూడదు; ఉంటే ప్రార్థన ద్వారా తొలగించుకోవాలి. శరీర కార్యములు జరిగించేవారు దేవుని రాజ్యమునకు వారసులు కాలేరు. దేవుని ఉగ్రత అట్టివారిపైకి వస్తుంది. కాబట్టి శరీరకార్యములు జయించి ఆత్మనియమములలో నడుచుకోవాలి. దేవుని వాక్యమను ఆత్మ ఖడ్గముతో శరీర కార్యములను చంపివేయాలి. దేవునికి లోబడి యుండి దేవుని వాక్యము ఎత్తిపట్టి అపవాదిని ఎదిరించాలి. అప్పుడు వాడు నీ యొద్ద నుండి పారిపోతాడు.

**'కావున భూమిమీదనున్న మీ అవయవములను, అనగా జారత్వమును, అపవిత్రతను, కామాతురతను, దురాశను, విగ్రహారాధనయైన ధనాపేక్షను చంపి వేయుడి. వాటివలన దేవుని ఉగ్రత అవిధేయుల మీదికి వచ్చును.'**

– కొలస్సీ 3:6


**'అన్యాయస్థులు దేవుని రాజ్యమునకు వారసులు కానేరరని మీకు తెలియదా? మోసపోకుడి; జారులైనను విగ్రహారాధికులైనను వ్యభిచారులైనను ఆడంగితనముగల వారైనను పురుషసంయోగులైనను దొంగలైనను లోభులైనను త్రాగుబోతులైనను దూషకులైనను దోచుకొనువారైనను దేవుని రాజ్యమునకు వారసులు కానేరరు. మీలో కొందరు అట్టివారై యుంటిరి గాని, ప్రభువైన యేసుక్రీస్తు నామమునను మన దేవుని ఆత్మయందును మీరు కడుగబడి, పరిశుద్ధపరచబడినవారై నీతిమంతులుగా తీర్చబడితిరి."** – 1 కొరింథీ 6:6–11

ఎవరు కూడ పుట్టుకతో పవిత్రులు కారు. యేసు రక్తము చేత మనము కడుగబడి పరిశుద్ధ పరచబడ్డాము. కావున నీవు ఇక పాపము జోలికి పోకూడదు. ప్రాచీన స్వభావమును వదిలిపెట్టి నవీన స్వభావమును ధరించుకోవాలి.

**'కావున మునుపటి ప్రవర్తన విషయములోనైతే, మోసకరమైన దురాశలవలన చెడిపోవు మీ ప్రాచీన స్వభావమును వదలుకొని మీ చిత్తవృత్తియందు నూతన పరచబడినవారై, నీతియు యథార్థమైన భక్తియుగలవారై, దేవుని పోలికగా సృష్టింపబడిన నవీనస్వభావమును ధరించుకొనవలెను.'**

– ఎఫెసీ. 4:22–24.

మీరు ఊరకనే నిలుచుని చూస్తేనే చాలు! దేవుడే గొప్పకార్యాలు జరిగిస్తాడు. మీరు వాటిని చూచి స్తోత్రాలు చెల్లిస్తుండడమే



– బ్రదర్.రత్నకుమార్ (గుంటూరు)

# మరనాత వేద పాఠశాల హైదరాబాదు





**డా॥ నిరీక్షణ కంచర్ల**
డైరెక్టర్ – మరనాత వేద పాఠశాల

**రెవ. గుళ్ళపల్లి మోజెస్ చౌదరి**
వ్యవస్థాపక అధ్యక్షులు – మరనాత విశ్వాస సమాజము

ఈ క్రింది కోర్సులు ATA ద్వారా గుర్తించబడినవి

| కోర్సు | అర్హత | వ్యవధి |
|---|---|---|
| Dip.Th | 10th పాస్ | 2 సం॥లు |
| B.Th | ఇంటర్ పాస్ | 3 సం॥లు |

తెలుగు మరియు ఆంగ్ల భాషలలో విద్యా బోధన





అడ్మిషన్లు జరుగుచున్నవి వెంటనే సంప్రదించండి

దరఖాస్తులు మాకు చేరవలసిన ఆఖరు తేది జూన్ 4, 2016

ఆశక్తి గల వారు వెంటనే 100 రూ M/O పంపి సీటు రిజర్వు చేసుకొనగలరు

స్త్రీలకు ప్రత్యేక వృత్తి విద్యా కోర్సులు

డైరెక్టర్
మరనాత వేద పాఠశాల
రాఘవేంద్రనగర్, కూకట్‌పల్లి
హైదరాబాద్ - 530072
ఫోన్: 9052 772252, 9866 111064

చేతి పనులు ఎంబ్రాయిడరి పెయింటింగ్ కంప్యూటర్ టైలరింగ్







**లోకోక్తి :** ❖ మనం జీవించి ఉన్నరోజులు నడుస్తున్న చరిత్రగా మనకు అనిపించదు. అలాగే మనకు చరిత్రగా ఉన్న ఆ రోజుల్లో జీవించిన వారికి ఆ రోజులు చరిత్రగా అనిపించవు. – జాన్.డబ్ల్యు గార్డనర్.

❖ కుటుంబం కోసం త్యాగం చేసేవాడు ఉన్నతుడైతే, దేశం కోసం త్యాగం చేసేవాడు మహాత్ముడవుతాడు – గాంధీ

క్రైస్తవేతరులకు

క్రైస్తవులు యేసుక్రీస్తును గూర్చి ఇతరులకు సులువుగా తెలిపేందుకు

# సువార్త సులువుగా...

దేవుడున్నాడంటే అత్యధికులకు అభ్యంతరం ఉండదు. ఎవరా దేవుడు అంటే? రకరకాల జవాబులొస్తాయి. మనల్ని, సృష్టిని చేసినవాడే దేవుడని మనమంటే వారు అభ్యంతరం చెప్పరు. అలాగే కష్టనష్టాల్లో, సుఖదు:ఖాల్లో మనల్ని కాపాడేవారే దేవుడన్నా ఒప్పుకుంటారు. మరణాంతరం మనల్ని పరలోకం లో చేర్చుకుంటారన్నా నమ్ముతారు. మంచిది, ఇటువంటి భావాలున్న వారందర్నిపై వాటి విషయమై ప్రశ్నించి ఆలోచింపజేయగలగాలి. విశ్వానికి సంబంధించిన మనతో సహా అన్ని విషయాలపై చర్చిస్తూ బైబిల్‌ను బట్టి జవాబులిస్తూ వారిని ఆశ్చర్యచకితులను గావించాలి. వాటిని బట్టి ఎదుటివారికి సువార్తను సులువుగా అందించగలం. అదెలాగో తెలిపేందుకే ఈ మా ప్రయాస. అందుకు సంబంధించిన అంశాలు ఒక్కొక్కటిగా ఇకపై ఇస్తాం. సృష్టిని, మనుష్యులను గూర్చి బైబిలు తెలిపిన విషయాలెన్నో...!

## యేసుక్రీస్తు, మనుష్యులను గూర్చి తెలిపినది

"నీ తలవెంట్రుకను నలుపుగా, తెలుపుగా గాని చేయలేవు" అన్నారు యేసు. ఆ మాట పలికి ఇప్పటికి సుమారు 2వేల సంవత్సరాలైంది . ఇప్పటికెన్నో రకాల ఆవిష్కరణలు,ఔషదాలు మనిషి కనిపెట్టినా వెంట్రుకలను శాశ్వతంగా నలుపు, తెలుపు రంగులోకి మార్చలేకున్నారు. యేసు మనల్ని నిర్మించారన్నదానికి ఇది నిదర్శనం. కాబట్టే మన వెంట్రుకల స్వభావాన్ని గురించి చెప్పగలిగారు. ఇలా ఇప్పటికి ఎవరూ ఎక్కడా చెప్పలేదన్నది నిజమా? కాదా? మీరే చెప్పాలి.. అని ప్రశ్నించండి.ఆలోచన రేకిత్తించండి.

క్రైస్తవనాడు మొదటిపేజీలోను, ఇచ్చటను ఇవ్వబడింది ఇతరులను నొప్పించక సువార్త చెప్పుట ఎలాగో క్రైస్తవులకు నేర్పుటయే వైకెయార్

మీరు 'క్రైస్తవనాడు' పేపర్లు మిస్సయ్యారా! అయితే ఈ వెబ్‌సైట్‌ను దర్శించండి.
www.christavanaadu.weebly.com

మీరు విన్న సంగతులే కావొచ్చు..
ఇప్పుడు మీకవి క్రొత్తగా అన్పిస్తాయి!?

# సర్వసత్యము సులువుగా...

**మ**నలో అనేకులు లేఖనాన్ని గమనించక అతిక్రమిస్తూ దేవునికి 'వందనాలు' చెబుతుంటారు. ఇది ఘోరమైన లేఖనాతిక్రమణ. దేవునికి–'స్తోత్రము'. సహోదరులకు– 'వందనము'. బైబిలు దీన్ని స్పష్టీకరిస్తుంది. ఆలాగున చెబితేనే దేవునికిష్టం. ఆయన వ్రాయించినట్లుగానే మనం చదవాలి.. ఆచరణలో చూపాలి. దేవుని యెడల భయభక్తులు అంటే లేఖనాలను ఉన్నవి ఉన్నట్లుగానే గౌరవిస్తూ బోధించాలి. అదేమంత తప్పుకాదులే అన్న చులకన భావం బైబిలు యెడల ఉండరాదు. మోషే దేవుని మాట సరిగ్గా వినక పాటించలేదు. అందువల్ల ఆయన పోగొట్టుకున్నదేంటో మనకు తెలుసు. దేవుడు 'స్తోత్రార్హుడు', సహోదరులు 'వందనాలకు' పాత్రులు. ఎవరికివ్వాల్సిన గౌరవం వారికి ఆపాదించాలి. దేవునికి వందనాలు చెబుతూ సహోదరులతో దేవుని సమానునిగా చేయుట దేవుని కించపర్చుటే. ఆయన 'సర్వోత్తమత్వాన్ని' అగౌరవించినట్లేనన్నది అందరూ ఎరగాలి. దేవునికి 'వందనాలు' చెప్పేవారు తమ ధోరణి మార్చుకోవాలి.'స్తోత్రము' చెల్లించాలి. లేఖనం మారదు. అది స్థిరమైనది, ఘనమైనది. మార్పన్నది మనకే.

ఎలా చెప్పినా పర్వాలేదులే అనుకోకండి. దేవుడు చెప్పినట్లే అనుసరించాలి

## 7 దినములలో పరిశుద్ధ గ్రంథము నేర్చుకొనవచ్చు

| మొదటి దినము | రెండవ దినము | మూడవ దినము | నాలుగవ దినము | ఐదవ దినము | ఆరవ దినము | ఏడవ దినము |
|---|---|---|---|---|---|---|
| ఆది కాండము, ప్రారంభాలు | నిర్గమ కాండము, ధర్మశాస్త్రము | ప్రధాన యాజకత్వము, ప్రవక్తలు | క్రీస్తే ప్రధాన యాజకుడు | అపొస్తలుల క్రియలు విశ్వాసము | వాక్యము స్థిరపరచు బడుట | క్రైస్తవుడు సంఘము రాజ్యము |

ఆసక్తిగలవారు సంప్రదించండి. ఏ ప్రాంత వాసులైనా నేర్చుకొనవచ్చు.
నేర్చుకోగోరినవారు సమయమును సంపూర్తిగా వినియోగించవలెను. ఉచితముగానే నేర్చుకొనవచ్చు.
గ్రంథము, నోట్సు మీవే. ఇచ్చట ఇవ్వబడవు.

ప్రతి అభ్యర్థి ఒక రోజుకి సుమారు 6గం॥ నుంచి 9గం॥ల సమయాన్ని కేటాయించాలి. దూర ప్రాంతాల నుంచి వచ్చేవారికి భోజన సదుపాయం మరియు ట్రావెలింగ్ ఇవ్వబడును.



**వాక్యోపదేశకులు :**
బ్రదర్ డి.వి.ఎస్.ప్రకాష్
(క్రీస్తు సంఘ సువార్తికులు), అనకాపల్లి, విశాఖజిల్లా.
సెల్ : 8985645674, 9505497347.

**సమయము :**
ఉ॥ 9 -12గం॥ల వరకు
మ॥ 2 - 5గం॥ల వరకు
సా॥ 6 - 9గం॥ల వరకు

"సంఘము ద్వారా తన యొక్క నానావిధమైన జ్ఞానము ఇప్పుడు తెలియబడవలెనని ఉద్దేశించి" (ఎఫెసీ 3:8-11)

లోకోక్తులు ❖ నీ సంకల్పం సిద్ధించుటకు ఆత్మనిగ్రహం, మౌనం అలవర్చుకో - గాంధీ ❖ ఇతరుల కోసం జీవించే జీవితమే విలువైనది - ఐన్‌స్టీన్ ❖ తపన, పట్టుదల ఉన్న వారి దగ్గరికే విజయం వస్తుంది. ❖ గొప్ప పనిని ఎవరూ ఆరంభించలేరు. మనం ఆరంభించిన పనే గొప్పది అవుతుంది - 'జింగ్ జిగ్లర్' ❖ నిరాశావాదం పిరికితనానికి వేసుకొనే ముసుగు - హిట్లర్
❖ ఏ ప్రాణిని చంపకూడదు. ఆ ప్రాణిలోని దుర్గుణాన్ని మాత్రమే చంపాలి. అలాగే దుర్గుణాన్ని నిర్మూలిస్తే ప్రతి మనిషి మంచివాడే -యోగివేమన



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 410 / 1 / 2, Ambedkar Nagar, Arilova, Old dairy farm (Po), Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.